

# మనం

చిత్తూరు | తిరుపతి

ఆదివారం 30, మార్చి 2025

4 పేజీలు








# పేదల పక్షపాతి ఎన్టీఆర్

**బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ పాటుపడ్డారు**

**ఎన్టీఆర్ స్పూర్తితో పేదరికం లేని సమాజమే సీఎం చంద్రబాబు లక్ష్యం**

**ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్ పనిచేస్తోంది**

**4వ రోజు కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి వెల్లడి**

కుప్పం, మార్చి 29 మనం న్యూస్: ఎన్టీఆర్ పేదల పక్షపాతి అని ఆయన స్పూర్తితో పేదరికం లేని సమాజం కోసం సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని నారా భువనేశ్వరి అన్నారు. సామాజిక న్యాయం కోసం ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారని, ఆయన అడుగుజాడల్లో సీఎం చంద్రబాబు పయనిస్తున్నారని అన్నారు. 4వ రోజు కుప్పం పర్యటనలో భాగంగా పలు కార్యక్రమాల్లో భువనేశ్వరి పాల్గొన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలతో సమావేశమయ్యారు. సామాజిక న్యాయం టీడీపీతోనే సాధ్యం టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కుప్పంలో కార్యకర్తల సమక్షంలో జరుపుకోవడం చాలా సంతోషకరంగా ఉంది. బడుగు,బలహీన వర్గాల ప్రజల అభ్యున్నత కోసమే ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారు. కేవలం 9 నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతితో పాటు మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే సీఎం చంద్రబాబు పార్టీని ముందుకు తీసుకువెళ్తున్నారు. పేదలందరికీ సంక్షేమం అందేలా చర్యలు తీసుకుంటున్నారు.

కార్యకర్తలే టీడీపీ బలం ఎన్ని ఒడుదుడకులు వచ్చినా పార్టీని అంటిపెట్టుకుని, చంద్రబాబు గారికి తోడుగా నిలిచింది కార్యకర్తలే. కష్టాల్లో ఉన్నప్పుడు మాకు మనోధైర్యాన్ని ఇచ్చింది కార్యకర్తలే. గత ఐదేళ్ళలో ఎందరో కార్యకర్తలు పార్టీ కోసం తమ జీవితాలను త్యాగం చేశారు. కొందరు ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడారు. జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు విడిచారు. కార్యకర్తలను అన్ని విధాలా ఆదుకుంటాం. వారికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా నిలబడతాం.

**ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే పేదల ముఖాల్లో చిరునవ్వు**

ఎన్టీఆర్ ట్రస్ట్ స్థాపించి 28 సంవత్సరాలయ్యింది. ఎన్టీఆర్ స్పూర్తితో, చంద్రబాబు గారి ఆలోచనలు, సహకారంతో ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ట్రస్ట్ ద్వారా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఇప్పటి వరకూ 7,531 మందికి శిక్షణ అందించాము. 2,500 మందికి ఉద్యోగాలు కూడా వచ్చాయి.

**ట్రస్ట్ ద్వారా సేవల విస్తరణ**

ట్రస్ట్ ద్వారా సంజీవని ఆరోగ్య క్లీనిక్ లు నడుపుతున్నాము. ఈ క్లీనిక్స్ వల్ల ఒక లక్షా 60 వేల 290 మందికి ఉచితంగా వైద్య సేవలు అందించాము. ఇందుకోసం రూ. 4 కోట్ల 2 లక్షల 50 వేలు ఖర్చు చేశాం. ట్రస్ట్ ద్వారా 14 వేల 56 హెల్త్ క్యాంప్స్ కూడా నిర్వహించాము.

# ఎక్కువ చెత్త ఉత్పత్తి చేసే వారే చెత్త నిర్వహణ చేసేలా చూడండి..

**కమిషనర్ ఎన్.మౌర్య**





నగరంలో ఎక్కువ చెత్త ఉత్పత్తి చేసే అపార్ట్మెంట్స్, వాణిజ్య సముదాయాల (బల్క్ జనరేటర్స్) వారు సొంతంగా చెత్త నిర్వహణ చేసుకునేలా అవగాహన కల్పించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో హెల్త్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో ఎవరైతే 100 కేజీల కంటే ఎక్కువ చెత్తని ఉత్పత్తి చేస్తున్నారో వారంతా తడిచెత్తను వాళ్ళ పరిధిలోనే కంపోస్ట్ ఎరువుగా మార్చుకునేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా అపార్ట్మెంట్లు, హోటల్స్, వాణిజ్య సముదాయాల వారు అన్నారు. ఉపాధ్యాయ నగర్ లోని అపార్ట్మెంట్ల వద్ద చెత్త నిర్వహణ చాలా చేశారని ఆవిధంగా నగరంలో బల్క్ వెస్ట్ జెనరేటర్ చేసేలా చూడాలని అన్నారు. అలాగే హోమ్ కంపోస్టు తయారు చేసేలా చూడాలని అన్నారు. ఇలా చేయడం వలన చెత్త సేకరణ, నిర్వహణ సులభతరం అవుతుందని అన్నారు. ఆ దిశగా అధికారులు అన్ని వార్డుల్లో చేయాలని అధికారులను ఆదేశించారు. వినాయక సాగర్ లో స్విమ్మింగ్ పూల్ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అన్నారు. బైరాగిపట్టెడ లోని రామానాయుడు స్కూల్ లో చెత్తను కంపోస్టు ఎరువుగా తయారు చేయటాన్ని పరిశీలించారు. స్కూల్ గోడలకు పెయింటింగ్ చేయించాలని అధికారులకు సూచించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.రమణ, మహేష్ , ఏసిపిలు బాలాజీ, మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు , శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి తదితరులు ఉన్నారు.

# నేడు ఉగాది కవి సమ్మేళనం

తిరుపతి మార్చి 29 మనం న్యూస్ : శ్రీ విశ్వావసు నామ ఉగాదిని పురస్కరించుకుని పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ధూర్జటి రసజ్ఞ సమాఖ్య సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు ఉగాది కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు వేదిక ప్రధాన కార్యదర్శి యువశ్రీ మురళి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లగడపాటి భాస్కర్ సాహితీ పురస్కారాలు ఈ ఏడాది సాహితీ వేత్తలు గౌడుగుచింత గోవిందయ్య కు, డాక్టర్ నారాయణ స్వామి లకు ప్రదానం చేయనున్నట్లు ప్రదాతలు లగడపాటి కిరణ్మయి, కృష్ణశశిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, రచయితలు, సాహితీ అభిమానులు పాల్గొని విజయవంతం చేయగలరన్నారని ఆ ప్రకటనలో తెలిపారు

# శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



తిరుమల,మార్చి29,మనం న్యూస్: శ్రీ విశ్వావసునామ ఉగాది సంవత్సరాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానముల ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మం భక్తులకు, ఉద్యోగులకు, అర్చకులకు, ప్రజలకు నూతన తెలుగు సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన తెలుగు సంవత్సరాదిని ఉత్సాహంగా జరుపుకోవాలని, శ్రీ పద్మావతీ వేంకటేశ్వరుల ఆశీస్సులతో భక్తులందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి కొండంత అండ

**ఎమ్మెల్యే పులివర్తి నాని.**

**కార్యకర్తల అభివృద్ధి, సంక్షేమమే టిడిపి లక్ష్యం.**

**ఆర్సీపురంలో వైభవంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు.**






రామచంద్రపురం : కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి కొండంత అండని, పార్టీకి వెన్నుముక లాంటి కార్యకర్తలే అధినేతలని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) అన్నారు. శనివారం మండలంలోని నడవలూరులో సాయి ప్రసాద్ రెడ్డి, కిషోర్ రెడ్డి, వేదాంత్ రెడ్డిల ఆధ్వర్యంలో, ఎన్ఆర్ కమ్మపల్లి లో గ్రామస్తుల సమక్షంలో జరిగిన 43 టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొని టిడిపి జెండా పతావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రజలే దేవుళ్ళు.... సమాజమే దేవాలయం అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. పేద బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త స్వర్గీయ ఎన్ టి రామారావు ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా నేను ముందుండి కష్టాలలో పాలుపంచుకుని పరిష్కరిస్తానన్నారు. కార్యకర్తల సంక్షేమం, అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా భీమా పథకాలు, సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తున్నారని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. పార్టీ విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో గుర్తింపు, పదవులు ఇస్తామన్నారు. చంద్రగిరిలో నా ఘన విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్త, నాయకులకు, అభిమానులకు, టిడిపి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నడవలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించారు, మహిళల సాధికారత కోసం చేతివృత్తులు నేర్చుకునేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. మహిళలందరూ చేతివృత్తులను నేర్చుకుని స్వశక్తితో ఆర్థిక అభివృద్ధిని సాధించాలని మహిళలను కోరారు. నాంకాలవ సమీపంలో ఉన్న శ్రీ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఎం తిరుమలరెడ్డి, జనార్ధన్ చౌదరి, ఎన్ చిన్నబాబు, టి కేశవులు నాయుడు, కే నరసింహారెడ్డి, కమలాకర్ రెడ్డి, చైతన్య, నాగరాజు, చైతు, రమేష్, మధుసూదన్ రెడ్డి, కృష్ణమూర్తి రెడ్డి, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి. ఢిల్లీ నాథ్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, చిట్టిబాబు, ఉమాపతి నాయుడు, పూజారి సుబ్రహ్మణ్యం యాదవ్, రావిళ్ళ గిరి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



తిరుపతిటౌన్, మార్చి 29,మనం న్యూస్: జిల్లాలోని ప్రజలందరికీ విశ్వావసు నామ తెలుగు సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలను గౌ.జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్, జిల్లా ఎస్.పి వి.హర్ష వర్ధన్ రాజు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, ఎంఎల్ఏ లు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, డి ఆర్ ఓ నరసింహులు తదితరులు తెలిపారు.

తెలుగు వారు జరుపుకునే ఈ ఉగాది పండుగను మనం తెలుగు సంవత్సరాదిగా సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటామని, సహృద్భావ వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవాలని తెలిపారు. ఉగాది పచ్చడిని ఆరు రుచుల (తీపి, పులుపు, వగరు, కారం, చేదు, ఉప్పు) సమ్మేళనంతో తయారుచేసే ఈ ప్రసాదం ఎంతో విశిష్టమైనది అని అన్నారు. తెలుగు సంవత్సరాది ప్రారంభం నుండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సిరి సంపదలతో తుల తూగాలని, వారికి అంతా మంచే జరగాలని వారు ఆకాంక్షించారు.

## రంజాన్ పండుగ ప్రభుత్వ సెలవు కారణంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**



తిరుపతి, మార్చి 29 : ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో మరియు రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాలలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం ఈ నెల తేదీ 31 న సోమవారం రంజాన్ పండుగ ప్రభుత్వ సెలవు కారణంగా రద్దు చేయడమైనదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా కేంద్రానికి మరియు రెవెన్యూ డివిజన్, మండల కేంద్రాలకు ఈ సోమవారం అర్జీలతో రావద్దని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## సోలార్ విద్యుత్తుకు ప్రోత్సాహం

**సోలార్ విద్యుత్ పనులను పరిశీలించిన ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె. సంతోష రావు**

తిరుపతి, మార్చి 29: ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎపిఎస్పిడిసిఎల్) పరిధిలో సోలార్ విద్యుత్తు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు తెలిపారు. తిరుపతి సర్కిల్ పరిధిలోని నారావారిపల్లెలో పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద సోలార్ రూఫ్ టాప్ సిస్టమ్ ఏర్పాటు పనులను సిఎండి సంతోష రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారావారిపల్లె గ్రామంలో దాదాపు వందశాతం సర్వీసులకు రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్ ఏర్పాటు పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఇక రంగంపేట, చిన్నరామాపురం, కందులవారిపల్లె పంచాయితీల్లో 2,000 సర్వీసులకు సోలార్ రూఫ్ టావ్ సిస్టమ్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించి ఇప్పటికే 70 శాతం పనులు పూర్తియ్యాయని, మిగిలిన పనులను పది రోజుల్లోగా పూర్తి చేసి, అన్ని సర్వీసులను చార్జ్ చేస్తామని తెలియజేశారు. కాగా నారావారిపల్లెలో ఆర్డిఎస్ఎస్ పథకం కింద విద్యుత్ లైన్ల ఏర్పాటు, ఇండోర్ సబ్-స్టేషన్ నిర్మాణ పనులను కూడా సిఎండి పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. సురేంద్ర నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చిన్నరెడ్డెప్ప, పి. బాలాజీ, ఎన్. వాసవీలత, సోలార్ ఏజెన్సీల ప్రతినిధులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




## పేద ముస్లింలకు రంజాన్ తోఫా అందించిన కుప్పం ఎడ్యుకేషనల్ సొసైటీ

కుప్పం మార్చి 29 మనం న్యూస్: కుప్పం ఎడ్యుకేషనల్ సొసైటీ చేర్మేన్ బి సి నాగరాజ్ తన సేవా కార్యక్రమాలలో భాగంగాపవిత్ర రంజాన్ నెలను పురష్కరించుకొని, కుప్పంలోనిపేద ముస్లింలకు దాదాపు 160 కుటుంబాలకు నిత్యవసరసరకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సుఖసంతోషాలతో నిర్వహించుకోవాలనే ఆశయంతో తమవంతు సాయం అందించమన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదర, సోదరీమనులందరికీ బి సి ఎన్ ఎడ్యుకేషనల్ సొసైటి చేర్మేన్ బి సి నాగరాజ్ మరియు సభ్యులు ఎన్ శాంత నాగరాజ్ , సునీల్ రాజ్ , సాగర్ రాజ్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలుగు రాష్ట్ర ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం.

**తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని చాటడానికే తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం**

**టిడిపి చిత్తూరు పార్లమెంటరీ కార్యదర్శి సతీష్, పార్టీ నాయకురాలు హేమావతి**



చిత్తూరు బ్యూరో మేజర్ న్యూస్: యావత్ తెలుగు రాష్ట్ర ప్రజల గుండెచప్పుడు తెలుగుదేశం పార్టీ అని అలాగే తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని చాటి చెప్పే అందుకే దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీనీ స్థాపించారని తెలుగుదేశం పార్టీ చిత్తూర్ పార్లమెంటరీ కార్యదర్శి 32 వ డివిజన్ ఇంచార్జ్ బెల్లం సతీష్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి, 32 వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతి లు పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ అధిష్టాన పిలుపుమేరకు చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నేతృత్వంలో చిత్తూరు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు సి ఆర్ రాజన్ ఆ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 43 వ అవిర్భావ దినోత్సవాన్ని చిత్తూరు నియోజకవర్గంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 32 వ డివిజన్ పరిధిలోని స్థానిక వార్డు సచివాలయ వీధిలో టిడిపి 32 వ డివిజన్ నాయకురాలు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెల్లం సతీష్, నల్లాటూర్ హేమావతి లు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ యావత్ తెలుగు రాష్ట్ర ప్రజల గుండెల్లో గుండె చప్పుడు గా మారిందన్నారు. అప్పటి కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేక తెలుగు ప్రజలు తీవ్రమైన దుర్భిక్షకాన్ని ఎదుర్కొంటున్న సమయంలో నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించి తెలుగు రాష్ట్ర ప్రజలను ఆదుకున్నారని అప్పటినుండి యావత్ తెలుగు రాష్ట్ర ప్రజల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ నిరంతరం పాటుపడు తూనే ఉందన్నారు. దివంగత ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు ను ఆదర్శంగా తీసుకొని తెలుగుదేశం పార్టీని తన భుజస్కంధాలపై వేసుకొని ఆయన అడుగుజాడల్లో తమ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టన అటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలకు అందిస్తూ పార్టీని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా మార్చి వేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్, వైసిపి పాలనలో తెలుగు రాష్ట్ర ప్రజలు పడిన కష్టాలు తమ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు రాకతో పూర్తిగా చేరిపోయాయి అన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ఆదర్శంగా తీసుకుని చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ గతంలో ఏ శాసనసభ్యులు చేయునటువంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చిత్తూరు నియోజకవర్గంలో చేపడుతున్నారని ఆయన ఆధ్వర్యంలో మరో కొద్ది నెలల్లో చిత్తూరు నియోజకవర్గ రూపురేఖలే మారిపోనున్నదని అన్నారు. ప్రజలకు చిన్న సమస్య ఎదురైన చిటికలో దానిని పరిష్కరించేందుకు చొరవ చూపుతున్న చిత్తూరు శాసనసభ్యుల పనితీరు యావత్ రాష్ట్ర ప్రజలు కూడా గమనిస్తూనే ఉన్నారు అన్నారు. అదేవిధంగా ప్రజల సమస్యలను వినడం కోసమే వారంలో ఒక్కరోజు ప్రజా దర్బార్ ను రాష్ట్రంలో తొలిసారిగా ప్రవేశపెట్టిన ఘనత తమ నియోజకవర్గ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ కే దక్కుతుందని అన్నారు. అలాగే చిత్తూరు నియోజకవర్గంలో చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదులో కూడా రాష్ట్రస్థాయిలో మొదటి వరుసలో నిలబడటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆనంద్, టిడిపి నాయకులు ఆనంద్ నాయుడు, ఎమ్మెస్ నాయుడు, హేమగిరి, ఎల్లప్ప, శ్రీనివాసులు, టిడిపి మహిళలు మీనా, గిరిజ, రమాదేవి, ప్రియా, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం తెలుగు ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం

**ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**



పుంగనూరు: మార్చి 29 మనం న్యూస్ : పుంగనూరు పట్టణ గ్రామీణ ప్రాంతా లలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు పుంగనూరు పట్టణంలో పట్టణ అభివృద్ధి కమిటీ నాయకులు సివిరెడ్డి రామకృష్ణంరాజు శ్రీకాంత్ గ్రామీణ ప్రాంతమైన చదళ్ల గ్రామంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు మొదట ఎన్టీఆర్ చిత్రపటానికి పూజలు గావించి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు సందర్భంగా జోహార్ ఎన్టీఆర్ జోహార్ ఎన్టీఆర్ చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్య దైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు ప్రజలకు చేసిన సేవలను మర్చిపోలేనిదని 1982 సంవత్సరం మార్చి 29 న నందమూరి తారకరామారావు గారు పేద బడుగుల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం మహిళల కోసం భావితరాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించి మార్చి 29న తెలుగు ప్రజలకు ఒక శుభదినంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని ఆ తర్వాత మన ప్రియతమ నాయకుడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో నేటికీ 43 వసంతాలు పూర్తిచేసుకుని రెండు తెలుగు రాష్ట్రాలలో తిరుగులేని ఎదురులేని ఎన్నో అద్భుతాలు సృష్టించిన మన తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు ఈ కార్యక్రమం పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు పుంగనూరు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల తెలుగుదేశం పార్టీ నాయకులు సివిరెడ్డి మాధవ రెడ్డి రామకృష్ణంరాజు వెంకటరెడ్డి శ్రీకాంత్ వెంకటరమణ యాదవ్ రామయ్య

క్లస్టర్ ఇంచార్జి గంగాధర్ మండల ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి షమీప్రీతి యాదవ్ ఐటీడీపీ కుమార్ మాజీ ఎంపీటీసీలు గంగులప్ప వెంకటరమణ వెంకటస్వామి మాజీ సర్పంచ్ భీమ్ గాని పల్లి వెంకటరమణ యాదవ్ సుబ్రహ్మణ్యం రాజు మంగం కాలనీ నాగరాజా మాజీ కౌన్సిలర్ లు చంద్ర మాజీ సర్పంచ్ కృష్ణ నాయక్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




చౌడేపల్లి మార్చ్ 29 మనం న్యూస్: చౌడేపల్లి బస్టాండ్ నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జి వర్యులు చల్లా రామచంద్రారెడ్డి సూచనలతో చౌడేపల్లి మండల అధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి చిట్టి అధ్యక్షతన చౌడేపల్లి బస్టాండ్ నందు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి కార్యక్రమ వేడుకలో భాగంగా మండల నాయకులు కార్యకర్తలు భారీగా చేరుకుని పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు పలువురు నాయకులు మాట్లాడుతు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ని స్థాపించి 43 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆ మహనీయునికి నీవాళ్ళు అర్పించి రామారావు కన్న గ్రామ స్వరాజ్యం చంద్రన్నతో సాధ్యమవుతుందని కొనియాడారు అనంతరం ప్రజలకు మిటాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు కార్యక్రమములో మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి. యువ నాయకులు ప్రదీప్ రాజు. కోటూరు చంద్రమౌళి. పంజాని పల్లి బాబు. చారాల బాబు రెడ్డి. ఎక్స్ ఎంపిటిసి వెంకటరమణ . మహ్మద్ గని. మునివేంకటప్ప. నారాయణరాజు అర్జున్. %జుఇ% ఎంపిటిసి. వెంకటరమణ.. మండల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 43. వ తెలుగుదేశం పార్టీ ఆవిష్కరణ దినోత్సవం

**ఎమ్మెల్యే. మండల పార్టీ నాయకులు జెండా ఎగరేసి కేక్ కట్ చేశారు**



బంగారుపాళ్యం మార్చి 29 మనం న్యూస్. పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలములోనే శనివారం బెంగళూరు చెన్నై జాతీయ రహదారి పక్కనే ఉన్న తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి . నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43,ఆవిష్కరణ దినోత్సవం చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేసి 10 కేజీల కేకులు కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనంతరం బెంగళూరు చెన్నై జాతిరానికి మీదుగా తెలుగుదేశం పార్టీ పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తో పాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎంపీ జయప్రకాష్. ధరణి నాయుడు. మాజీ మార్కెట్ చైర్మన్ జయచంద్ర నాయుడు. తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వైస్ సర్పంచి మండల ఉపాధ్యక్షులు లోకనాథ్ నాయుడు. మాజీ సింగల్ విండో అధ్యక్షులు యామచంద్ర నాయుడు. తెలుగుదేశం పార్టీయువ నేత మోహన్ నాయుడు. జెసిపి శివ. జంబు వారి పల్లి మాజీ సర్పంచి కమల్ నాథ్ రెడ్డి. కవి.( చంద్రశేఖర్ ) సూరి నాయుడు.. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు జనార్ధన్ గౌడ్. బుస నాగరాజా. మండల ప్రధాన కార్యదర్శి జాకీర్. తుమ్మ కుప్పం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గిరిబాబు. తెలుగు యువత రమేష. పూతలపట్టు తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు బల్లేరి మోహన్ కుమారి. మండల మహిళా అధ్యక్షురాలు రాధిక. దేవేని. మండల తెలుగుదేశం పార్టీ మండల ఆశీస్సులు అధ్యక్షులు రవి. తవణంపల్లి మాజీ జడ్పిటిసి వెంకటేష్ చౌదరి రవి నాయుడు. పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని నందమూరి తారక రామారావు గారు స్థాపించిన 43వ తెలుగుదేశం పార్టీ ఆవిష్కరణ దినోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం తో పాటు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేసి కేక్ కట్ చేశారు. అంతకుముందు స్థానిక పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్నతెలుగుదేశం పార్టీ తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మావల్లిపురంలో ఘనంగా తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



రామచంద్రాపురం, మార్చి 29 (మనం న్యూస్) చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రపురం మండలం గంగిరెడ్డిపల్లి పంచాయతీ పద్మావల్లిపురం( గొల్లపల్లి)లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో బడుగు బలహీన వర్గాలు రాజకీయంగా చైతన్యవంతులై అనేక రాజకీయ పదవులను పొందారన్నారు. పార్టీ వ్యవస్థాపకులు దివంగత నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించడంతోనే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయ్యారు అన్నారు. ఎన్టీఆర్ పార్టీ స్థాపనతో ప్రభంజనం సృష్టించారని కిలో రెండు రూపాయల బియ్యం, స్థానిక సంస్థలులలో బీసీలకు రిజర్వేషన్ కార్యక్రమాలను తీసుకొచ్చారని అన్నారు, చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని ఆదేశాల మేరకు పద్మావల్లిపురం తెలుగు దేశం పార్టి నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘణంగా నివాలి అర్పించారు. అనంతరం పార్టి జెండా ఆవిష్కరించారు. అన్న నందమూరి తారక రామారావు తొమ్మిది నెలల కాల వ్యవధిలో పార్టీని స్థాపించిన మహానుభావుడని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ముందుకు వచ్చి రెండు రూపాయలకే కిలో బియ్యం, సగం ధరకే చేనేత వస్త్రాలు, ప్రతి పేదవారికి కూడు, గుడ్డ కల్పించి, తెలుగు గంగ కాలువను నిర్మించి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టి నాయకులు ఢిల్లీ నాధరెడ్డి, జి. జీవరత్నం, మోహన్ యాదవ్, దేవేంద్రయ్య, జి. సుబ్బయ్య, పాల్గొన్నారు.

## 43 వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం దినోత్సవం



వెదురు కుప్పం. మనం న్యూస్ మార్చి 29: వెదురు కుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయతీ లో మొరవా గ్రామంలో 43 వ పార్టీ ఆవిర్భావం దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రాళ్ళ దేవరాజులు నాయుడు, బియ్యం రవి మాజీ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ యూనిట్ ఇంచార్జ్ మాజీ, సర్పంచ్ మొగి లయ్య, ఎస్సీ సెల్ నాయకులు బూత్ కమిటీ కన్వీనర్ సి రాజగోపాల్, బూత్ కమిటీ కన్వీనర్ చిరంజీవి నాయుడు ఎన్ శంకరయ్య మండల యువత నాయకులు మనోహర్ నాయుడు, శ్రీనాథ్ రెడ్డి, జై చంద్ర బోయుడు దిలీప్ రెడ్డి రాణి చంగల్పన్ రెడ్డి, మౌనిక, బత్తుల, యువరాజు మురళి, సుబ్రహ్మణ్యం, జగదన్, లోకనాథరెడ్డి, జానకిరామిరెడ్డి, ప్రేమ్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, నేతాజీ, గిరి, బాలాజీ, చిరంజీవి, రాజయ్య,కోలా చిరంజీవి, కోలా సురేష్, బాబు, మరియు తిరుమలయ్య పల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పార్టీ ఆవిర్భావం దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు...



రాష్ట్రం అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం.. మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు....ఎస్ఆర్ పురం మార్చి 29 (మనం న్యూస్ ): ఎస్ఆర్ పురం మండలంలో ని తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను స్థానిక టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. నూతనంగా పార్టీ స్థూపాన్ని ఏర్పాటుచేసి జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ పురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గంధమనేని జయశంకర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, భాస్కర్ నాయుడు ,మాధవ నాయుడు, బాలాజీ నాయుడు ,నిరంజన్ రెడ్డి ,బాబు, మోహన్ నాయుడు ,సాఫ్ట్వేర్ బాలు ,ధనంజయ నాయుడు ,ఢిల్లీ, కే యం రవి , సిద్దయ్య శెట్టి ,స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**తిరుపతి రూరల్ టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి.**




తిరుచానూరు, మార్చి 29 (మనం న్యూస్) చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం, తిరుచానూరు మేజర్ పంచాయతీలో చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని ఆదేశాల మేరకు, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి హాజరై విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు తొమ్మిది నెలల కాల వ్యవధిలో పార్టీని స్థాపించిన మహానుభావుడని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ముందుకు వచ్చి రెండు రూపాయలకే కిలో బియ్యం, సగం ధరకే చేనేత వస్త్రాలు, ప్రతి పేదవారికి కూడు, గుడ్డ కల్పించి, తెలుగు గంగ కాలువను నిర్మించి రైతుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అని కొనియాడారు. అనంతరం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో చిత్రపటానికి టెంకాయలు కొట్టి పాలాభిషేకం చేసి గ్రామస్తులకు పండ్లు, స్వీట్లు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, హరి రామ్ రెడ్డి, దామా సాయి రాయిల్, మోహన్ రెడ్డి, వాసు, సల్మాన్ రాజు, జీవన్, ఖలీమ్, రమణ రాయల్, అరుణాచలం, బాలు, రంజిత్, నీలకంఠం, సురేష్, సూర్య టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## తుంబకుప్పంలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

బంగారుపాళ్యం, మార్చ్ 29: మనం న్యూస్: చిత్తూరు జిల్లా,బంగారుపాళ్యం మండలం,తుంబకుప్పం గ్రామపంచాయతీలో టిడిపి యువ నాయకులు ఆర్.ఎన్.రవితేజ, ఆర్.ఎన్. సుమంత్ ల ఆధ్వర్యంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదటగా పార్టీ వ్యవస్థాపకుడు,మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రవితేజ మాట్లాడుతూ,సోషల్ మీడియా ద్వారా పార్టీకి విశేష సేవలు అందిస్తున్నానని ఐటీడీపీలో ఆరవ ర్యాంకు సాధించానని తెలిపారు. ఎన్నికల సమయంలో గ్రామంలో గడపగడపకు వెళ్లి పార్టీ మేనిఫెస్టోని ప్రచారం చేశామని,కానీ ప్రస్తుతం కొందరు నాయకులు తమను పట్టించుకోకుండా తమ గ్రామంలో అధికారం చలాయిస్తున్నారని తెలిపారు. తమకు కేవలం చంద్రబాబు లోకేష్ బాబు సైకిల్ గుర్తు మాత్రమే కనిపిస్తాయని, వారికోసమే కష్టపడతామని తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన సుమారు 200 మంది అభిమానులు కార్యకర్తలకు అల్పాహారాన్ని మధ్యాహ్నం సమయంలో ఏర్పాటు చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం సాయంత్రం గ్రామంలోని వృద్ధులకు అనాధలకు పండ్లు,రొట్టె లను పంపిణీచేశారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు సి.కె.ఎన్.ప్రసాద్, ఎం.వెంకటరత్నం,శేఖర్, ఇ.లోకయ్య,వి.గోపి,కె.గోపి, జనసేన సీనియర్ నాయకులు ఆవుల శాంతమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం...



గుడిపాల.. మార్చి 29 మనం న్యూస్ తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో శనివారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేసి స్వర్గీయ ఎన్టీ రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే పనిచేస్తుందని జెండా మోసిన ప్రతి కార్యకర్తకి ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం నేడు రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం లో జరుపుకుంటున్నారని వాడవాడలా పార్టీ జెండా రెపరెపలాడుతుండటం పండుగ వాతావరణం తలపిస్తుందని తెలిపారు కార్యక్రమంలో రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సిఆర్ రాజన్ చూడ చైర్మన్ కటారి హేమలత మాజీ ఎమ్మెల్సీ దొరబాబు గుడిపాల మండలపార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మేయర్ అముద మాజీ బాలాజీ నాయుడు తుమ్మల సాంబశివ నాయుడు పీటర్ అనిల్ కుమార్ చంద్రమోహన్ ఉదయ బాల కిట్టు తదితరులు పాల్గొన్నారు

## ఐ ఆర్ ఎం కాలేజీలో ఉగాది మహోత్సవ సంబరాలు




కుప్పం మార్చి 29 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించిఐ ఆర్ ఎంకాలేజీలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది ఉత్సవాలనుఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ ధయానిధి ప్రసంగిస్తూ కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కళాశాలో పనిచేస్తున్న అధ్యాపకులకు విధ్యార్ధిని, విధ్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. దయానిధి ప్రసంగిస్తూ భవిషత్తులొ అన్ని మతాలకు సంబంధించిన పండుగలను నిర్వహించగలమని సర్వమానవ సౌభ్రాత్రుత్వం తమ అభిమతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఆర్ ఎం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లక్ష్మిదేవి మరియు ప్రిన్సిపాల్ అరుళ్ రాజ్ పాల్గొని ప్రసంగించారు. కళాశాల అధ్యాపకుల బృందం మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగిన ముందస్తు ఉగాది వేడుకలు




వెదురు కుప్పం. మనం న్యూస్ మార్చి 29: వెదురుకుప్పం మండలం కేంద్రంలో డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ముందస్తు ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద అధ్యక్షతన కళాశాల ఆవరణలో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి ఉగాది పచ్చడిని తయారు చేసి, అందరికీ పంచిపెట్టారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, తెలుగు సంస్కృతిని ప్రతిబింబించే నృత్యాలు, పాటలు, నాటికలు ప్రదర్శించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఉగాది పండుగ ప్రాముఖ్యతను వివరించారు. కొత్త సంవత్సరం అందరికీ ఆనందాన్ని, శ్రేయస్సును తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే విద్యార్థులు తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుకోవాలని సూచించారు.అధ్యాపకులు మాట్లాడుతూ, విద్యార్థులకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను విద్యార్థులందరూ కలిసి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.విద్యార్థులు మాట్లాడుతూ, ఉగాది పండుగను కళాశాలలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు తెలుగు సంస్కృతిని, సంప్రదాయాలను తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ పి. వెంకటేష్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సి.మంగళ గౌరీ, కల్చరల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.భీమామోహన్ రావు, డాక్టర్ వి.ప్రభాకర్ రావు, డాక్టర్ ఏ.సీ.భరణి నాథ్ రెడ్డి,డాక్టర్ కె.శంకర్ రెడ్డి మరియు అధ్యాపక అధ్యాపకేత్ర బృందం, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.


## కాపు పల్లి రవీంద్రారెడ్డికి గౌరవ డాక్టరేట్






పలమనేరు మార్చి 29 మనం న్యూస్: కాపుపల్లి రవీంద్రారెడ్డికి తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రానికి విడదీయరాని బంధం ఉందని చెప్పవచ్చు.తిరుమలలో జరిగే నిత్యాన్నదానానికి, కాపుపల్లి రవీంద్రారెడ్డి కొన్ని వేల టన్నులు కూరగాయలను, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర నుండి, దాతల సహకారంతో, ఇప్పటివరకు పంపిస్తూనే ఉన్నారు.ఆయన సేవలను గుర్తించిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారు తమిళనాడుకు చెందిన హొసూర్లో, కాపుపల్లి రవీంద్రారెడ్డికి గౌరవ డాక్టరేట్ ఇచ్చి, ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ సభ్యులు మరియు పలమనేర్ నిత్యాన్నదానానికి కూరగాయలు సేకరించే సభ్యులు కాపుపల్లి రవీంద్రారెడ్డి, కిషోర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం కాణిపాకం





శ్రీ స్వామివారి ఆలయం నందు రేపు వైభవంగా ఉగాది వేడుకలు, పంచాంగ శ్రావణం ఆలయంలో ప్రత్యేక పూలతో అలంకరణలు మరియు విద్యుత్ దీప కాంతులతో సిద్ధమైన కాణిపాకం ఆలయం..

# ఆర్థిక సమృద్ధికి పెట్టింది పేరు విశ్వావసు నామ

**ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించే తెలుగు సంవత్సరాది**

**యువతకు భక్తినేర్పరిచే విశ్వావసు**

**విశ్వావసు తెలుగు సంవత్సర ప్రాముఖ్యతను తెలిపిన ప్రముఖ జ్యోతిష్య పండితులు చక్రధర సిద్ధాంతి**



తిరుపతి : ఆర్థిక సమృద్ధికి పెట్టింది పేరు విశ్వావసు నామ తెలుగు సంవత్సరమని వెల్లడించారు రాష్ట్ర నంది అవార్డు గ్రహీత, జ్యోతిష్య చక్రవర్తి, ప్రముఖ జ్యోతిష్య పండితులు, దైవాజ్ఞ రత్న డాక్టర్ చక్రధర సిద్ధాంతి.తెలుగు సంవత్సరాది ఉగాది నేపథ్యంలో విశ్వావసు నామ సంవత్సర విశేషాలను ఆయన శనివారం తెలుగు ప్రజలకు తెలియజేసారు. విశ్వానికి ప్రతిరూపం శ్రీ విశ్వాస నామ సంవత్సరమని చెప్పిన చక్రధర్ సిద్ధాంతి..., ముందుగా తెలుగు ప్రజలందరికీ.., శ్రీ విశ్వాస నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.శ్రీ విశ్వావసు అంటే అష్ట వసూలు ఈ భూమి మీదకు వచ్చిన దినమని పేర్కొన్నారు. ఉగస్య ఆది అనేదే ఉగాదని,.., "ఉగ" అనగా నక్షత్ర గమనం - జన్మ - ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక ఉగాది అయిందన్నారు చక్రధర సిద్ధాంతి. ఇంకొకవిధంగా చెప్పాలంటే, 'యుగం' అనగా రెండు లేక జంట అని కూడా అర్థం వస్తుందని.., ఉత్తరాయణ, దక్షిణాయనములనబడే.. ద్వయ సంయుతం 'యుగం' కాగా, ఆ యుగానికి ఆది యుగాది అయిందనీ..., అదే ఉగాది గాను, తెలుగు సంవత్సరాదిగా ప్రాచుర్యం పొందని వివరించారు. పురాణాల ప్రకారం, చైత్ర మాసం శుక్ల పక్షం శుద్ధ పాడ్యమి తిథి నాడు అంటే ఉగాది రోజున సృష్టి ప్రారంభమైనట్లు పండితులు చెబుతారనీ.. వేదాలను తస్కరించిన సోమకుడిని హతమార్చి మత్స్యావతారంలో ఉండే విష్ణువు వేదాలను బ్రహ్మ దేవుడికి అప్పగించిన శుభ తరుణ పురస్కారంగా విష్ణువు ప్రీత్యర్థం "ఉగాది"ఆచరణలోకి వచ్చిందని..,. చైత్ర శుక్ల పాడ్యమి తిథి నాడే ఈ విశాల ప్రపంచాన్ని బ్రహ్మదేవుడు సృష్టించినట్లు పురాణాల ద్వారా తెలుస్తోందనీ,. అందుకే సృష్టి ఆరంభానికి సంకేతంగా ఉగాది పండుగను జరుపుకుంటారని వివరించారు. యుగ ప్రారంభానికి నాంది పలికిన రోజు ఉగాది కనుకనే...ఈ రోజున పంచాంగ శ్రవణం చేయడం వల్ల సకల శుభాలను చేకూరుస్తుందని తెలియజేశారు. తెలుగు సంవత్సరాది రోజున ఉగాది పచ్చడికి ప్రత్యేక స్థానం ఉందని చెప్పిన చక్రధర్ సిద్ధాంతి.., షడ్రుచుల కలయికే ఉగాది పచ్చడికి ప్రతిరూపమన్నారు. మానవ జీవితం కూడా షడ్రుచులతో మిళితమై ఉంటుందన్నారు. తెలుగు వారి క్యాలెండర్ ఉగాది నుంచి ప్రారంభం అవుతుందనీ..., ఈ తెలుగు నూతన సంవత్సరం మొదటి రోజుని ఉగాదిగా జరుపుకుంటామన్నారు. దీనికి కారణం ప్రకృతి సహజత్వమనీ.., మనిషి ప్రకృతికి, కాలానికి అనుగుణంగా జీవిస్తున్నాడని చెప్పారు. కనుక ప్రకృతి నూతనంగా మారినప్పుడు.. మనిషి జీవన విధానం కూడా నూతనంగా మొదలవుతుందనీ తెలియజేశారు. హిందూ పంచాంగం ప్రకారం ఒకొక్క తెలుగు సంవత్సరానికి ఒకొక్క పేరు ఉంటుంది. ఈ ఏడాది ఉగాది పేరు విశ్వావసు నామ సంవత్సరమనీ చక్రధర సిద్ధాంతి వెల్లడించారు. మార్చి 30 వ తేదీ ఆదివారం పాడ్యమి తిథి నుంచి ఈ విశ్వవాసు సంవత్సర మొదలు కానున్న నేపథ్యంలో ఈ ఏడాది మనిషి జీవితం ఎలా సాగనుంది..,ఆదాయ, వ్యయాలు, కష్ట, సుఖాలు, వ్యాధులు వంటి అనేక విషయాలను తెలుసుకోవాలని భావిస్తామన్నారు. ఈ ఏడాదిలో మొక్కలు పెరుగుదల అంతంత మాత్రంగానే ఉంటుందనీ.,. దీంతో రైతులకు ఫలాలను కూడా మోస్తరు రేటుతో ఇస్తాయన్నారు. సంపద అధికంగా ఉండదు. అదే సమయంలో అసలు ఈ రోజు చేతిలో డబ్బులు లేవు అనే రోజు ఉండదని తెలిపారాయన. ఈ సంవత్సరంలో వర్షాలు అధికంగా పడవు లేదా కరువు కూడా ఏర్పడదన్నారు. అంటే వర్షాలు సమృద్ధిగానే కురుస్తాయన్నారు . దొంగతనం భయం పెరుగుతుందనీ,. కొత్త వ్యాధులు లేదా ప్రతిచోటా ఒకే వ్యాధి వ్యాపించడం వంటి అనేక ఆరోగ్య సమస్యలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు దురాశతో నిండి ఉంటారనే విషయాన్ని సిద్ధాంతి బహిరంగపరిచారు. రాజకీయాల్లో కూడా విప్లవాత్మక మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందన్నారు.. ముఖ్యంగా విశ్వావసు తెలుగు సంవత్సరం ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందిస్తుందనీ.., యువతకు భక్తి మార్గాన్ని చూపిస్తుందని తెలిపారు. విశ్వావసు సంవత్సరం ఆదివారం రావడం వల్ల.., సూర్యుడు తన ఆధిపత్యాన్ని కొనసాగించే అవకాశం ఉందన్నారు.దీంతో ఎండలు కూడా మండే సందర్భం లేకపోలేదన్నారు. ఉగాది పండగ రేవతి నక్షత్రంతో ప్రారంభమవుతుందనీ.., ఈ నక్షత్రంలో ఏడాది ప్రారభం కావడం వలన ప్రజలు సౌమ్యంగా ఉంటారని చెప్పారు. ఈ నక్షత్రం వలన కలిగే శుభ ఫలితాలను మార్గశిర మాసంలో చూడవచ్చునన్నారు. ఈ సంవత్సరంలో సంపద సమృద్ధిగా ఉంటుందనీ,... ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లగలరన్నారు. ఉగాది ప్రారంభంలో ఐంద్ర యోగం ఉంటుందనీ..,. ఇది శుభ యోగంగా పరిగణించబడుతుందని ప్రవచించారు. కనుక ఈ సంవత్సరం రాష్ట్రానికి, దేశానికి శుభప్రదమైనదని కాంక్షించారాయన. రాష్ట్రంలో అనుకున్న పనులు నెరవేరుతాయనీ..,. పాలకులు, ప్రజలు ఇద్దరూ సంతోషంగా ఉంటారనీ ప్రముఖ జ్యోతిష్య పండితులు చక్రధర సిద్ధాంతి.., విశ్వావసు నామ తెలుగు సంవత్సరాదిలో గోచరించే

# ప్రశాంతంగా పంచాయతీ వేలం పాటలు

**వారపు సంత రూ"24, 04,000/ లక్షలు**

**ప్రైవేటు బస్టాండు రూ"7, 59,000/ లక్షలు**

**జంతు వధశాల రూ"2, 42,000/ లక్షలు**



చంద్రగిరి, మార్చి 29 మనం న్యూస్ : సర్కారు వారి పాట తగ్గింపు విషయంలో వేలంలో పాల్గొనే గుత్తేదారులకు ఇంచార్జ్ ఈవో వెంకటరత్నం నాయుడు కు స్వల్ప వాగ్వివాదం తో పంచాయతీ వేలంపాటలు ప్రశాంతంగా జరిగాయి. ప్రధానంగా చంద్రగిరి వారపు సంత సర్కారు వారి పాట 24 లక్షల రూపాయలతో మొదలుకాగా గుత్తేదారులైన కాపు వీధి సునీల్, సాయి చరణ్ పాటలో పాల్గొనగా కాపు వీధి సునీల్ 24,04,000/- రూపాయలకు హెచ్చు పాటదారుడుగా నిలిచి వారపు సంత గేటు వసూలను సొంతం చేసుకున్నాడు. ప్రైవేట్ బస్టాండ్ పాట కు గుత్తేదారులుగా గురువారెడ్డి, వెంకటరెడ్డి, రమేష్ బాబులు పాల్గొనగా సర్కారు వారి పాట 7,59,000/- వేల రూపాయలతో పాట మొదలు కాగా గుత్తేదారులు ఎవరూ ఆసక్తి కనపరచలేదు. జంతు వధశాల కు పోటాపోటీగా వేలంపాట జరిగింది. సర్కారు వేలంపాట 1.20 లక్షలతో ప్రారంభం కాగా దీనికి గౌస్ బాషా, నవీన్ రెడ్డి, గురువారెడ్డి, మహమ్మద్ బాషా లు గుత్తేదారులుగా పాటలో పాల్గొన్నారు. ప్రధానంగా నవీన్ రెడ్డి, గురువారెడ్డి, మహమ్మద్ భాష ల మధ్యనే పోటాపోటీగా సాగిన ఈ వేలం చివరగా 2,42,000/- లు హెచ్చు పాటదారుడుగా మహమ్మద్ భాషా జంతువదశాల వేలంపాటను దక్కించుకున్నారు. ప్రైవేట్ బస్టాండ్ వేలంపాటను వెంకటరెడ్డి 7,62,000/- రూపాయలకు హెచ్చు పాట దారుడుగా నిలిచి దక్కించుకోవడం జరిగింది. 01.04.25 వ తేదీ నుండి 31.03.26 వ తేదీ వరకు గుత్తేదారుల గేటు వసూలు చేసుకోవచ్చని వారు పాడిన మొత్తం వారం లోపల ఒకేసారి చెల్లించాలని ఈవో వెంకటరత్నం నాయుడు తెలిపారు.

### తిర్నుపతి పట్టణాభివృద్ధి సంస్థ 2025-26 ఆర్థిక బడ్జెట్ లో

# అబివృద్ధి పనుల కేటాయింపులో నియమ నిబంధనలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**రుపతి పట్టణ అభివృద్ధి సంస్థ నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం : తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య**



తిరుపతి, మార్చి 29 : తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సర%శీ% బడ్జెట్ లో అభివృద్ధి పనుల కేటాయింపులో నియమ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. తుడ కార్యాలయం లో శనివారం నిర్వహించిన తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ మొదటి బోర్డు సమావేశంలో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య, ఏం.ఏ. అండ్ యుడి ఓ.ఎస్.డి.వెంకట సుబ్బయ్య, ఆర్.డి. శ్రీనివాసులు పాల్గొని పలు అభివృద్ధి పనులపై చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ 2025-26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టవలసిన అభివృద్ధి పనుల కేటాయింపుల్లో అన్ని నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఆర్థిక సంవత్సరం బడ్జెట్ 2025-2026 వార్షిక బడ్జెట్ లో 611 కోట్లకు ఆమోదం తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరం ఖాతా నివేదికలను ప్రిన్సిపల్ అకౌటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్ వారిచే ఆడిట్ చేయించేయందుకు, రేణిగుంట మండలం, సూరప్పకశం నందు 145 ఎకరములలో పద్మావతి నగర్ లేఔట్ నందు సిసి డ్రెయిన్స్ నిర్మాణానికి, విద్యుద్దీకరణ పనులు చేయుటకు, మహిళా యూనివర్సిటీ నందు విద్యార్ధుల సౌకర్యార్థం రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపారు. తుడా టవర్స్ నందు నివాసయోగ్యమైన 2,3,4 బెడ్ రూమ్ ఫ్లాట్స్ ను ఈ-వేలము ద్వారా విక్రయించారు. అలాగే గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ యందు వాణిజ్య గదులను, 2,3,4 ఫ్లోర్లు నందు కార్యాలయపు గదులను విక్రయం, లీజు కు ఇచ్చుటకు ఆమోదం తెలిపారు. నెల్లూరు-తడ, తడ-శ్రీకాళహస్తి మరియు పుత్తూరు నుండి కదూరు వరకు ఉన్న మూడు ప్రధాన రహదారులకు రోడ్ డెవలప్మెంట్ ప్లాన్లను, కన్సల్టెన్సీ ద్వారా చేయటానికి, తుడా లో విలీనమైన ప్రాంతాల మాస్టర్ ప్లాన్ తయారీపై టెండర్లను ఆహ్వానించేందుకు, యస్.వి.యూనివర్సిటీ పరిధిలో ఆమోదించిన ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్ రోడ్డులను తొలగించుట కొరకు ప్రభుత్వం వారికి ప్రతిపాదనలు పంపుట కొరకు ఆమోదం తెలిసారు. చంద్రగిరి నియోజక వర్గం మామండూరు వద్ద యం.ఐ.జి లేఔట్ ను అభివృద్ధి పరచుటలో సవరణ లేఔట్ ప్లాన్ ను డి.టి.సి.పి వారి ఆమోదము కొరకు పంపేందుకు బోర్డు నిర్ణయి%శీ%చారు, రుయా హాస్పిటల్ నందు రోడ్లు అభివృద్ధి పరచుటకు ఆమోదం తెలిపారు.తుడా ఉపాధ్యక్షురాలు మౌర్య మాట్లాడుతూ.. తుడా నిధులతో ప్రజలకు ఉపయోగకరమైన పనులు చేపడదామని తెలిపారు. ఈ బోర్డు సమావేశంలో తుడా ఇంచార్జి సెక్రెటరీ కృష్ణా రెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, పి. ఓ.దేవి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## సులభతరమైన వ్యవసాయం కోసం యాంత్రీకరణ పథకానికి శ్రీకారం ఎమ్మెల్యే పులివర్తి నాని.







రామచంద్రాపురం: రైతన్నలు సులభతరమైన వ్యవసాయం చేయడం కోసమే యాంత్రీకరణ పథకానికి శ్రీకారం చుట్టినట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.రామచంద్రాపురం మండల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వ్యవసాయ శాఖ తరపున శనివారం వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని చేతులమీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే నానికి మహిళలు హారతులు పట్టగా, అపూర్వ స్వాగతం పలికిన జిల్లా వ్యవసాయ శాఖ అధికారి,వివిధ శాఖల మండల స్థాయి అధికారులు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో మొట్టమొదటిసారిగా రామచంద్రాపురం మండలంలోనే రాష్ట్ర ప్రభుత్వం రాయితీ ద్వారా రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు పంపిణీని ప్రారంభించామన్నారు.మండలం లో సుమారు 10 లక్షల 24 వేల రూపాయలతో సబ్సిడీ ద్వారా రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు.గత పాలకులు

వ్యవసాయ శాఖను, రైతులను గాలికి వదిలేసి నిర్వీర్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను ఆదుకోవడానికి అన్ని విధాల కృషి చేస్తున్నట్లు తెలియజేశారు.చంద్రగిరి నియోజకవర్గంలో రైతులు పడుతున్న కష్టాలను అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,వ్యవసాయ శాఖ మంత్రి అచ్చమ నాయుడు దృష్టికి తీసుకువెళ్లినట్లు ఎమ్మెల్యే నాని వివరించారు.రైతు కుటుంబం నుండి ఉన్నత స్థాయికి ఎదిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

రైతులను అన్ని విధాలా ఆదుకోవడనికి పథకాలను రూపొందించి,అమలు చేస్తున్నట్లు చెప్పారు.తాను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినని, రైతుల కష్టాలు తనకు తెలుసునని అందుకే రైతులకు అవసరమవు సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నానని తెలిపారు.ప్రకృతి వ్యవసాయాన్ని అందరూ అనుసరించాలని రైతులకు పిలుపు నిచ్చారు.చంద్రగిరి నియోజకవర్గానికి సుమారు 50 లక్షల రూపాయలు వ్యవసాయ పనిముట్లు కోసం మంజూరు చేసిన జిల్లా అధికారి ప్రసాద్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నమన్నరు.ఎండాకాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పశువులు మంచి నీళ్ల తాగడానికి మండలానికి సుమారు 373 మంచి నీళ్ల తొట్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రకటించారు.పార్టీలకు అతీతంగా రాంచంద్రాపురం మండలంలో అవసరమైన రైతులందరికీ పనిముట్లు పంపిణీ చేస్తామని తెలిపిన ఎమ్మెల్యే తెలియజేశారు రైతు కష్టాలను దృష్టిలో ఉంచుకొని రామచంద్రాపురం మండలంలోని 60 మంది రైతులకు సబ్సిడీ రూపంలో వ్యవసాయ పనిముట్లు,30 రకాల విత్తనాలతో కూడిన కిట్లను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు తాశిల్దారు వెంకటరమణ,ఎంపీడీవో ఇందిరా,మండల వ్యవసాయ అధికారిణి స్రవంతి,మండల పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గం అధికార ప్రతినిధి చినబాబు, సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి,కొట్టే నరసింహారెడ్డి,కోరా హరిబాబు, ఉమాపతి నాయుడు,మధుసూదన్ రెడ్డి,ముచ్చేలి ఢిల్లీ నాథ్ రెడ్డి,కొట్టే ధనంజయ రెడ్డి ముద్దుకృష్ణా రెడ్డి,లీగల్ సెల్ ఓరుగంటి మునెయ్య,ఎస్సీ సెల్ మల్లంపల్లి చిరంజీవి నియోజకవర్గం రైతు సంఘం ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం యాదవ్, మహిళా నాయకురాలు ఎద్దుల గుణసుందరి, బండి విజయ్ కుమార్ రెడ్డి,మురళి నాయుడు, చౌదరి నాయుడు, రామిరెడ్డి, కోటీశ్వర్ రెడ్డి,గిరి ధర్ రెడ్డి, పెద్ద ఎత్తున రైతులు,కూటమి పార్టీల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ తరపున ఉచిత గుండె చికిత్స కార్యక్రమం





కుప్పం మార్చి 29 మనం న్యూస్: లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ , బి ఆర్ డి హాస్పిటల్ మరియు వైదేహి హాస్పిటల్ , బెంగుళూరు చే ఉచిత గుండె చికిత్స మరియు నరాల చికిత్స శిబిరం విజయవంతం .....లయన్స్ క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్ , బి ఆర్ డి హాస్పిటల్ మరియు వైదేహి హాస్పిటల్ , బెంగుళూరు చే ఉచిత గుండె చికిత్స మరియు నరాల చికిత్స శిబిరం విజయవంతం గా నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత చికిత్స శిబిరాన్నీ మెడికల్ సూపరింటెండెంట్ విజయకుమారి మరియు డా. హరిత ప్రారంభించారు . 100 మందికి పైగా ఈ శిబిరంలో పాల్గొనారు . ఇందులో 10 మంది కి ఉచిత గుండె చికిత్స కు సిఫార్స్ చేసినారు .ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అడ్వైసర్ మహేష్ మాట్లాడుతూ అధికంగా జంక్ ఫుడ్ , వ్యాయామం లోపం తో ఈ మధ్య కాలంలో గుండె సంబంధిత వ్యాధులు ఎక్కువ వునందున ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు సద్వినియాగం చేసుకోవాలని కోరారు. అదేవిదంగా ఈ ఉచిత చికిత్స శిబిరానికి సహకరించిన బి ఆర్ డి హాస్పిటల్ అధినేత డా. సురేష్ బాబు కు ధన్యవాదాలు చెప్పారు . కార్యక్రమానికి డా. మోహిత్ , డా . నిరోషా , లయన్స్ క్లబ్ సభ్యులు సెల్వం, సెంథిల్ కుమార్ , చరణ్ , కృష్ణమూర్తి, శివ ప్రసాద్, హరి ప్రసాద్ , చలపతి , ఏకాంబరం , పి ఆర్ ఓ లోకేష్ , మణీ , అమర్ , హరి మరియు వైద్య సిబంది పాల్గొన్నారు.

# దౌర్జన్యంగా చింత చెట్టు నరికివేత....


**తలలు నరికి వేస్తానంటూ బెదిరింపులు కు పాల్పడిన సర్పంచ్**

**స్థానిక ఎమ్మెల్యే అండదండలతో రెచ్చిపోతున్న వైనం**

**ఎగువ చవట పల్లి పంచాయతీ టిడిపి సర్పంచ్ నిర్వాకం**

**అనుమతులు లేనిదే చెట్టు నరకడం నేరం.మండల తాసిల్దార్ మహేష్.**

ఐరాల, మనం న్యూస్ : మార్చ్ 29 :పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, అన్న చందంగా ఉమ్మడి ప్రభుత్వం ప్రగతి దిశగా అడుగులు ముందుకేస్తూ ఉంటే, ప్రభుత్వ విధానాలను ప్రగతిని తుంగలో తొక్కుతూ ప్రగతికి, ప్రభుత్వానికి అడ్డుపడుతున్నారు. అనునిత్యం ప్రగతి పదంలో నడిపించాలంటూ, రాష్ట్ర ప్రజలను ముందుకు తీసుకెళ్లాలంటే రాష్ట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిస్తూ ఉంటే, కొందరు టిడిపి నాయకులు, మరి ముఖ్యంగా ఎగువ చవట పల్లె తెలుగుదేశం పార్టీ సర్పంచ్ ఆగడాలు మరి ఈ ఉదంతానికి నిదర్శనం అవుతూ ఉన్నాయి. దీనికి సంబంధించి 2005లోనే చింత చెట్టుకి సంబంధించి పట్టా కలిగి ఉన్న కే వనజ చెట్టుకు సంబంధించి. దౌర్జన్యంగా శనివారం ఉదయం కొందరు వ్యక్తుల సహాయంతో సర్పంచ్, సంబంధించిన అన్నాతమ్ముళ్ళు చింత చెట్టుని నరికి వేయడం దారుణానికి నిదర్శనం. అదేవిధంగా పలుమార్లు అతని ఆగడాలకు హెచ్ మీరుతూ ఉండడంతో బాధితులు సైతం ఇదే విషయమై పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదులు కూడా చేసిన సందర్భాలు ఉన్నాయి. దీనికి తోడు స్థానిక ఎమ్మెల్యే అండదండలతో వీరి ఆగడాలు మరి తీవ్ర స్థాయికి చేరి పట్టా దారుని పై కలిగి ఉన్న చింత చెట్టుని సర్పంచి, వారి బంధు వర్గంతో ఈరోజు ఉదయాన్నే వారి వారి పని ఒత్తిడిలో వారు ఉండగా నిర్దాక్షణంగా 50 సంవత్సరాల చింత చెట్టుని నేలకి కుల దోశారు. ఈ విషయంపై స్థానిక తహసిల్దార్ నూ వివరణ కోరగా చింత చెట్టు పట్టాదారునికి ఎటువంటి పరిస్థితులను తగిన న్యాయం చేస్తానని, అలాగే దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయమని చెప్పడం జరిగింది అన్నారు. రెవిన్యూ అనుమతి లేనిదే చెట్టుని నరకడం చట్టపరమైన నేరమని అదేవిధంగా స్థానిక వీఆర్వో పంపించి సంఘటనా స్థలంలో జరిగిన విషయాలను అలాగే చిత్రాలను తమకు పంపించడం జరిగింది అన్నారు. ఎటువంటి పరిస్థితుల్లోనూ ఈ సంఘటనపై పూర్తి పూర్వపరాలు పరిశీలించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చామన్నారు.


28-03-2025

విషయము:- చింత చెట్లను నరికివేస్తామంటూ బెదిరింపు

K. వనజ

**ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మార్గదర్శనంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల ద్వారా**

# గ్రామాలలో ఉపాధి హామీ పనులు, మౌలిక సదుపాయాల కల్పన ఒక వరం

**జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు తీరు బాగుంది : జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్**





తిరుపతిటౌన్, మార్చి 29,మనం న్యూస్ : జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం బాగా అమలు జరుగుతోందని కూలీలకు ఉపాధి కల్పన, పని ప్రదేశాల్లో వసతుల కల్పన, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన సుస్థిరత అమలు బాగా జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు.

శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని విసి హాల్ నందు జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2024-25 లో అమలు తో సాధించిన ప్రగతి పై మరియు 2025-26 సం. ప్రణాలికలపై కలెక్టరేట్ విసి హాల్ నందు జిల్లా కలెక్టర్, డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారి రామ్మోహన్ లతో కలిసి మీడియా ప్రతినిధులతో ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం బాగా అమలు జరుగుతోందని కూలీలకు ఉపాధి కల్పన, సరాసరి వేతనం మరియు మౌలిక వసతుల కల్పన ద్వారా సుస్థిర ఆస్తుల కల్పన బాగున్నాయని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మార్గదర్శనంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనుల ద్వారా గ్రామాలలో ఉపాధి హామీ పనులు, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా సుస్థిర ఆస్తుల ఏర్పాటు ఒక గొప్ప వరం అని తెలిపారు.

2024-25 ఆర్థిక సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో 1.72 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి తద్వారా పెద్ద ఎత్తున గ్రామీణ మౌలిక సదుపాయాలను కల్పించి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడం జరిగిందన్నారు. కూలీలకు పని కల్పించడంలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 4853 చెరువులలో పూడిక తీత మరియు పునరుద్దరణ పనులు చేపట్టి 450 కోట్ల లీటర్ల నీటిని భూమిలోకి ఇంకింపజేసి రూ.124 కోట్ల రూపాయలు కూలీలకు వేతనాలుగా చెల్లించడం జరిగిందని తెలిపారు. ఎస్.సి/ఎస్.టి మరియు సన్న / చిన్నకారు రైతుల పొలాలలో 1064 పంట కుంటలు నిర్మించి రూ.6 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో కూలీలకు చెల్లించడం జరిగిందని, ఫీడరు కాలువలు మరియు పంట కాలువలలో సుమారు 1920 కిలోమీటర్లు పూడిక తీసి తద్వారా 46 కోట్ల రూపాయలు కూలీలకు వేతనాల రూపంలో చెల్లించడం జరిగిందని అన్నారు.

803 ఎస్.సి/ఎస్.టి మరియు సన్న / చిన్నకారు రైతుల పొలాల్లో కందకాలు త్రవ్వి రూ. 48 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో చెల్లించామని, 827 మంది ఎస్.సి / ఎస్.టి మరియు సన్న / చిన్నకారు రైతుల పొలాల్లో 1211 ఎకరాల పండ్ల తోటల (మామిడి,కొబ్బరి, జామ, సపోట, నిమ్మ, మునగ మరియు రోజా/ మల్లి పూలు) పెంపకం కొరకు రూ. 2.60 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో అలాగే 71.42 లక్షలు మెటీరియల్ రూపంలో చెల్లించడం జరిగిందని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా రోడ్డుకి ఇరువైపులా 30 కిలోమీటర్లు మొక్కల పెంపకం చేపట్టి 15 లక్షలు వేతనాల మరియు మెటీరియల్ రూపంలో చెల్లించామని తెలిపారు. 1500 మంది ఎస్.సి/ఎస్.టి మరియు సన్న / చిన్నకారు రైతులకు పశువులకు షెడ్లు నిర్మించి 20 కోట్ల రూపాయలు రైతులకు చెల్లించడం జరిగిందని, మొత్తంగా అన్ని రకాల పనులకు గాను కూలీలకు వేతనాల రూపంలో రూ. 260 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ మౌలిక సదుపాయల కల్పనలో బాగంగా రూ.100 కోట్లు వెచ్చించి గ్రామాలలో సి.సి రోడ్ల నిర్మాణము - 209.75 కి.మీ, తారు రోడ్లు - 3.8 కి.మీ, మెటల్ రోడ్లు -2.76 కి.మీ, టూరిసం రోడ్లు -6.24 కి.మీ మరియు వ్యవసాయ గోడౌన్ రోడ్లు 2.01 కి.మీ జిల్లా చరిత్రలో ఇప్పటి వరకు లేని విదంగా పనులను చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచ ప్రాధాన్యతలతో రాబోవు మూడు మాసాలకు ప్రణాళికలు సిద్దం చేయడం జరిగిందని అందులో భాగంగా జిల్లాలో పశువులకు నీటి తొట్ల నిర్మాణలు (%ఙఖ్రీవ ుతీశీబస్త్రష్ట్రం%) సుమారు 1600 కు పైగా సుమారు రూ.4.96 కోట్లతో అంచనాలు తయారు చేసి రెండు వారాలలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని వివరించారు. జిల్లాలో సేద్యపు నీటి కుంటలు (%ఖీుతీఎ ౯శీఅం%) సుమారు 3500 సేద్యపు నీటి కుంటలు సుమారు రూ.30 కోట్లతో నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, పంట కాలువలను పునరుద్ధరించడానికి సుమారు 1860 కిలోమీటర్ల మేరకు రూ.42.40 కోట్లతో కాలువలలో పూడిక తీతకు లక్ష్యం నిర్దేశించుకోవడం జరిగిందని అన్నారు. జిల్లాలో సుమారు 2440 చెరువులు మరియు కుంటలను రూ.62.58 కోట్లతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి ఉపాధి హామీ కూలీ లకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో సగటు వేతనం 307 రూపాయలుగా నిర్దేశించియున్నారని, . రూ.307 దినసరి వేతనం పొందడానికి ఆయా పనులకు సంబందించిన ఖచ్చితమైన కొలతలు ఇచ్చి పని చేయునట్లు మేట్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

2025 -26 ఆర్థిక సంవత్సరం లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 1.75 లక్షల కుటుంబాలకు పని కల్పించి 300 కోట్ల రూపాయలు వేతనాల రూపంలో చెల్లించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని తద్వారా మెటీరియల్ పనులతో గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా సుమారు 200 కోట్ల రూపాయలతో ఎస్.సి/ఎస్.టి గ్రామాలలో 100 శాతం సిమెంటు రోడ్ల నిర్మాణం పూర్తిచేయడం, గ్రామాలలో అనుసందానం లేని గ్రామాలకు రోడ్లు వేసి అనుసందానం చేయడం, మరో 1500 నుంచి 2000 మంది రైతులకి పశు వుల షెడ్లు నిర్మించడం, ఎస్.సి/ఎస్.టి మరియు సన్న / చిన్నకారు రైతులకు 1500 ఎకరాలలో పండ్ల తోటల పెంపకం చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని తద్వారా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన మేరకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో**

# క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరుకు మంత్రి కృషి అభినందనీయం

**క్రిటికల్ కేర్ యూనిట్ మంజూరు చేయడంతో మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వైద్యులు**

**ఏప్రిల్ 7 న ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం**



రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏప్రిల్ 7 తేదీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.శనివారం రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ లో ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్, ఇతర వైద్యులు మంత్రి ని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి సంబంధించి కొత్త సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని ఏప్రిల్ ఏడవ తేదీ కొత్త సభ్యులతో ప్రమాణస్వీకారం చేయటం జరుగుతుంద "న్నారు. నూతన జిల్లా, రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణానికి కృషి చేసిన మంత్రి కి ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్, మరియు వైద్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మాదకద్రవ్యాలు నివారణ అవగాహన కార్యక్రమం





కుప్పం మార్చి 29 మనం న్యూస్ : మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి... మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి నారాయణమూర్తి హితవు పలికారు. కళాశాల ఆవరణలో శనివారం ఉదయం మాదకద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మాదకద్రవ్యాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తడంతో పాటు సామాజిక మరియు మానసిక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నివారణపై వ్యాసరచన మరియు వకృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రదీప్ కుమార్, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజ్యలక్ష్మి, తెలుగు అధ్యాపకులు డాక్టర్ చంద్రబాబు, జువాలజీ అధ్యాపకులు డాక్టర్ సుదర్శనం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న గ్యాస్ ట్యాంకర్‌ను వెనకవైపు నుండి ఢీ కొట్టిన కంటైనర్



బంగారుపాళ్యం. మార్చి 29. మనం న్యూస్: చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం, కల్లూరుపల్లి రెవిన్యూ పరిధిలో, బోడబండ్ల క్రాస్ వద్దహెయిర్ గ్యాస్ ట్యాంక్ టైర్ పంచర్ కావడంతో, డ్రైవర్ పంచర్ వేస్తున్న సమయంలో, వెనకవైపు వస్తున్న కంటైనర్ ఆటోలోడ్ తో వస్తుండడంతో ఆగి ఉన్న ట్యాంకర్ ని ఢీకొనింది.ముందు వైపు ఉన్న గ్యాస్ ట్యాంకర్ లీకై మంటలు చెల్లరేగడం జరిగింది.ఈ ఘటనలో కంటైనర్ డ్రైవర్ కి గాయాలు కావడంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి డ్రైవర్ ను తరలించారు.వెంటనే హుటాహుటిన అగ్ని మాపక సిబ్బంది చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చి మంటలను ఆర్పారు.ఈ ఘటన శనివారం ఉదయం సుమారు 6:30 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. సుమారు ఒక కిలోమీటర్ మేర వాహనాలు ఇరువైపులా ఆగిపోయాయి.ఈ ఘటన తెలుసుకున్న వెంటనే బంగారు పాలెం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ కత్తి శ్రీనివాసులు ఘటన స్థలానికి చేరుకొని పోలీస్ స్టేషన్ సిబ్బంది సాయంతో ట్రాఫిక్ ను నియంత్రించి వాహనాలను తరలించారు.ద

## మానవత్వం చాటుకున్న ఎన్ హెచ్ ఆర్ సి సి ఎఫ్ చైర్మన్.



పలమనేరు,మార్చి 29, మనం న్యూస్: వేమనపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు పలమనేరు నుండి మారేడుపల్లి మీదుగా, శనివారం సాయంత్రం, తమ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో, ఎదురుగా రాంగ్ రూట్లో వస్తున్న వాహనాన్ని తప్పించబోయి, అదుపుతప్పి కింద పడి గాయాల పాలయ్యారు. ఈ ప్రమాదంలో మునెప్ప60 చెయ్యి విరగగా, మొగిలమ్మకు 58 స్వల్ప గాయాలయ్యాయి. అదే సమయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ చైర్మన్ మాదేశ్ తన సిబ్బంది శివశంకర్ కారులో వస్తుండగా, ప్రమాదాన్ని గుర్తించి ,తన వాహనంలో, గాయపడ్డ క్షతగాత్రులను పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. మానవత్వంతో వెంటనే స్పందించిన తీరు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఉచిత శిక్షణ.



చంద్రగిరి, మార్చి 29 మనం న్యూస్ : పదవ తరగతి తరువాత పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాల కోసం పాలిసెట్-2025 పరీక్షను ఏప్రిల్ 30వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణ మండలి నిర్వహిస్తుంది. ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణా తరగతులను ప్రభుత్వ పాలిటెక్నిక్, చంద్రగిరి యందు ఏప్రిల్ 2 వ తేదీ నుండి ఏప్రిల్ 28వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అందిస్తామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్. సుకుమార్ శనివారం తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను ఇంగ్లీష్ మరియు తెలుగు మాధ్యమాలలో ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాలిసెట్ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 15వ తేదీ వరకు గడువు ఉందని తెలిపారు. విద్యార్థులు తమ పదవ తరగతి హాల్ టికెట్, ఆధార్ కార్డు, తమ మొబైల్ ఫోన్ తో పాటు ఓసి, బిసి అభ్యర్థులు రూ. 400/- మరియు ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ. 100/- రుసుముతో సమీపంలోని పాలిటెక్నిక్ ను సంప్రదించి, దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. తదుపరి వివరాలకు జనరల్ సెక్షన్ విభాగాధిపతి డాక్టర్ టి. నరసింహారెడ్డి ని 8019729162 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని సూచించారు.

## దళిత వాడ సమస్యల పరిష్కరిస్తాం.: డీటీ కుమార్



మనం న్యూస్ సదుం మర్చి 29: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం సదుం గ్రామం యస్ యం పల్లి గ్రామంలో శనివారం పౌరహక్కుల దినం రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామానికి స్మశానవాటిక ఉన్నప్పటికీ అది కాస్త ఆక్రమణకు గురికావడం దారి లేకపోవడంతో ఇబంధులు పడుచున్నట్లు వివరించారు.అంతే కాకుండ డాక్టర్ బాబా సాహెబ్ విగ్రహం ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించాలని గిరి వినతి పత్రం అంద జేశారు సపంధించిన అధికారులు సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్థామన్నారు ఈకార్యక్రమంలో డీటీ కుమార్,%ఖుంఅ,జతీశీ% సురేష్ కుమార్,వార్డెన్, %ంఎుస% బాషా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మి నరసింహా, పోలీస్ సిబంది విశ్వనాధం, గిరి, దళిత నాయకుడు సీతాఫతి, గ్రామస్తులు పాల్గొన్నారు



## కలికిరి లో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

కలికిరి మార్చి 29 మనం న్యూస్ : కలికిరి లో తెలుగు దేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు షేక్ నిజాముద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శనివారం క్రాస్ రోడ్డులో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరి కాయలు కొట్టి ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 1983 లో తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. పార్టీ స్థాపించిన 9 నెలల కాలంలోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనని కొనియాడారు. పేద ప్రజల కు 2 రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, శాశ్వత గృహాలు వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. గ్రామీణ ప్రజల పాలనా సౌలభ్యం కోసం మొట్టమొదటి గా మండల వ్యవస్థ ను ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారని తెలిపారు. బీసీ లకు రాజకీయంగా ఉన్నత పదవులు కట్టబెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి, జనార్ధన్ గౌడ్, మల్ రెడ్డి, ఆనంద రెడ్డి, నాగభూషణం రెడ్డి, దేవేందర్ రెడ్డి, యల్లంపల్లి సహదేవ రెడ్డి, వేంపల్లి అబ్దుల్ ఖాదర్, సనావుల్లా,వేణుగోపాల్, మాలతీ,వెంకటనారాయణ రెడ్డి, శ్రీనివాస వర్మ, నాగరాజ, మున్వర్ అలీ, వైజాగ్ భాషా, షబ్బీర్ హుస్సేన్, మునాఫ్, అగస్తీశ్వర, వాటర్ షెడ్ రవి, ఏసురాజు, రోజారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



మనం న్యూస్ సదుం మర్చి 29: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం బస్టాండ్ ఆవరణంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మండల టీడీపీ కన్వీనర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు ఈకార్యక్రమంలో టీడీపీ నాయకులు పట్టాల కృష్ణా, అమరానాధ్, మహేశ్వర రెడ్డి,తిరుమలేష్, వసంత్ కుమార్, రాజన్న,పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వేణుగోపాలపురం గ్రామం ప్రైమరీ స్కూల్ మంజూరు చేయాలని కోరిన

### నియోజకవర్గం ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ బియ్యం రవి

వెదురు కుప్పం. మనం న్యూస్ మార్చి 29: వెదురు కుప్పం మండలం జీడీ నెల్లూరు ఎమ్మెల్యే ఆంధ్ర ప్రదేశ్ విప్ డాక్టర్ వి.ఎం థామస్ ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ సుమిత్ కుమార్ ని కలసి వెదురు కుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయితీ వేణుగోపాలపురం గ్రామంలో ప్రై మేరీ మోడల్ స్కూల్ ని మంజూరు. చేయమని ఈరోజు మాజీ అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ వైస్ ప్రెసిడెంట్ నియోజకవర్గ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ యూనిట్ ఇంచార్జ్ బియ్యం రవి ఎస్సీ సెల్ కార్యదర్శి బూత్ కమిటీ కన్వీనర్ సి రాజగోపాల్ మర్యాదపూర్వకంగా కలిసి కలెక్టర్ వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది వెంటనే స్పందించి అప్రూవల్ చేయడం జరిగింది.



## టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


### ఎన్టీఆర్ విగ్రహాల వద్ద టిడిపి జెండా ఆవిష్కరణలు

### పార్టీ కార్యాలయాల వద్ద కేక్ కటింగ్



తిరుపతి మార్చి 30 మనం న్యూస్. : తిరుపతి నగరంలో పలుచోట్లలో ఎన్టీఆర్ విగ్రహాల వద్ద పోమాలు వేసి కేక్ కట్ చేసి తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పోమానులు వేసి ఘనంగా నివాళులర్పించి ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తిరుపతి రేణిగుంట మార్గంలోని టిడిపి పార్లమెంట్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి టిడిపి నాయకులు షాప్ చైర్మన్ అల్యూమిని రవి నాయుడు మరియు బిసి యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ అలాగే టిడిపి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు జగన్నాథం, తిరుపతి పట్టణ అధ్యక్షులు వట్టికుంట శంకర్ నారాయణ, దంపూరి భాస్కర్ యాదవ్, మహేష్ యాదవ్ ,కృష్ణ యాదవ్, కొండా రామారావు, టిడిపి రాష్ట్ర మహిళా కార్యవర్గ కార్యదర్శి వెంకట పుష్పావతి , ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## ప్రతి పల్లె గ్రామ వీధుల్లో టిడిపి ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



చంద్రగిరి, మార్చి 29 మనం న్యూస్ : చంద్రగిరిలో ప్రతి పల్లె గ్రామ వీధుల్లో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చంద్రగిరి మండలం నాయకులు కార్యకర్తలు అటహాసంగా నిర్వహించారు. పార్టీ స్థాపించిన 9 నెలల కాలంలోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనని కొనియాడారు. పేద ప్రజల కు 2 రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు, శాశ్వత గృహాలు వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. గ్రామీణ ప్రజల పాలనా సౌలభ్యం కోసం మొట్టమొదటి గా మండల వ్యవస్థ ను ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారని తెలిపారు. బీసీ లకు రాజకీయంగా ఉన్నత పదవులు కట్టబెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో గౌస్ బాషా, ఏజిపల్లి బాల, రమేష్ రెడ్డి, రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి రాకేష్, ధనంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పథకాలు దేశానికే మార్గదర్శకంగా నిలిచాయి

### ప్రజలకోసమే ప్రభుత్వమనేలా టీడీపీ పరిపాలన

### ప్రాంతీయపార్టీగా ప్రారంభమై, జాతీయ రాజకీయాలను శాసించేస్థాయికి టీడీపీ ఎదిగింది :

### తెలుగుజాతిని ప్రపంచంలో నెంబర్-1 స్థానంలో నిలపాలన్నదే చంద్రబాబు లక్ష్యం

### సర్పంచ్ సంపూర్ణ ధన శేఖర్



కుప్పం మార్చి 29 మనం న్యూస్: కుప్పం మండలం సంబంధించి కంగుంది పంచాయితీలో రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ, పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని సర్పంచ్ సంపూర్ణ దన శేఖర్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావదినోత్సవాన్ని పురస్కరించుకొని,ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం నాయకుల, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ. తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తిచేసుకొని, 44వ సంవత్సరంలోకి అడుగుపెట్టడం పార్టీ కుటుంబసభ్యులుగా అందరికీ గర్వకారణమన్నారు.

ప్రజలకోసమే ప్రభుత్వమనేలా టీడీపీ పరిపాలన

పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించాలనే సదాశయంతో టీడీపీ ఏర్పడిందని, ప్రజలవద్దకు పాలన ద్వారా ప్రజల కోసమే ప్రభుత్వమనేలా టీడీపీ పరిపాలన చేసిందన్నారు. ఆడబిడ్డలకు ఆస్తిహక్కు, రూ. 2కే కిలోబియ్యం, బలహీనవర్గాలకు రాజ్యాధికారం వంటి వినూత్న పథకాలతో తెలుగుదేశం ప్రజలమనసులు గెలిచిందని తెలిపారు. ఒకప్పుడు ప్రాంతీయపార్టీగా ఏర్పడిన టీడీపీ, జాతీయరాజకీయాలను శాసించేస్థాయికి ఎదిగిందన్నారు. ఆనాడు ఎన్టీఆర్, ఇప్పుడు చంద్రబాబు కేంద్రంలోని ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించడం స్వాగతించాల్సిన విషయమన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబు బాటలోనే భవిష్యత్ లో లోకేశ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తారనే నమ్మకం, ధైర్యం కార్యకర్తలకు ఉందన్నారు.

భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొనే చంద్రబాబు ఆలోచిస్తారు

రాష్ట్రాన్ని దేశంలో, తెలుగుజాతిని ప్రపంచంలో నంబర్-1 స్థానంలో నిలపాలన్న లక్ష్యంతో, భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొనే చంద్రబాబు దూరదృష్టితో ఆలోచనలు చేస్తున్నారని గతంలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించినా, ఇప్పుడు ఏఐ సాంకేతికతను స్వాగతిస్తున్నా రాష్ట్రాభివృద్ధి ని దృష్టిలో పెట్టుకొని చేస్తున్నదేనని అమరావతి పోలవరం నిర్మాణం దిశగా భవిష్యత్ తరాలు సంతోషంగా జీవించేలా చంద్రబాబు ఆలోచన చేస్తున్నారని ఎన్ని సంక్షోభాలు, సవాళ్లు ఎదురైనా తెలుగుదేశం వాటిని తట్టుకొని నిలిచిందని, గత ఎన్నికల్లో 93శాతం స్ట్రైక్ రేట్ తో విజయం సాధించిందని . గత ప్రభుత్వ అరాచకాలు, దుర్మార్గాలను ఎదిరించి పోరాడిన నాయకులు, కార్యకర్తలు, లోకేశ్ యువగళం పాదయాత్ర తెలుగుదేశానికి అఖండ విజయం చేకూర్చాయని స్పష్టం చేశారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆర్థికాభివృద్ధి కోసమే చంద్రబాబు సత్సంకల్పంతో ఉగాదినాడు పీ-4 కార్యక్రమం ప్రారంభిస్తున్నారన్నారు. ఎన్టీఆర్, చంద్రబాబు అమలుచేసిన పథకాలు, సంస్కరణలు దేశానికి దిక్సూచిగా నిలిచాయని అందరికీ విద్య, ఉపాధి, ఆరోగ్యం, ఇళ్లు, రాష్ట్రానికి తాగునీరు, సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆనాడు, ఈనాడు, ఏనాడూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ పేదలపక్షానే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంపూర్ణ దన శేఖర్, వైస్ సర్పంచ్ వసంత తిరుపతి, పార్టీ అధ్యక్షుడు షరీఫ్, మాజీ సర్పంచ్ లోకేష్, ఏ శ్రీనివాసులు, భూత్ ఇంచార్జ్ రాజేంద్ర, మునాప్ జడ్పీ హైస్కూల్ చైర్మన్ వెంకటేష్ వినోదమ్మ,,రమేష్, హోదాలలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు

### పలు చోట్ల టీడీపీ జెండా ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

### బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్న పార్టీ టీడీపీ మాత్రమే

### ఎమ్మెల్యే షాజహాన్ బాషా





మదనపల్లి, మార్చి 29 మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మదనపల్లి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో వార్డ్ బైపాస్ రోడ్డులో తెలుగుదేశం నాయకులు రాగినేని రఘుపతి నాయుడు ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొని టీడీపీ జెండా ఆవిష్కరించారు. అంతకు మునుపు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో ఎన్టీఆర్ విగ్రహానికి ఫలహారాలు వేసి ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా ఎమ్మెల్యే నివాసం వద్ద కేక్ కట్ చేసి టిడిపి నాయకులు కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాసన భాషా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అని, తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు పూర్తయిందన్నారు. అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్ర అభివృద్ధి తో పాటు పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. నేడు రాష్ట్రంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమ లక్ష్యం గా పని చేస్తున్నారని కొనియాడారు. ఈ ర్యక్రమంలో టీడీపీ నాయకులు షంషీర్, టౌన్ బ్యాంకు చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, జేసీబీ మధు, తులసి రామకృష్ణ, బెల్లే రెడ్డి ప్రసాద్, పెద్ద సంఖ్య లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ ఉంటుంది

### ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తున్న చంద్రబాబు, లోకేష్

### 'వెనుక బడిన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యిస్తూ" పార్టీ పరంగా ప్రభుత్వ పరంగా వాళ్లకు వెన్నుదన్నుగా నిలిచిన పార్టీ తెలుగుదేశం పార్టీ

### టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్



తెలుగుజాతి గర్వించ దగ్గ ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీనేనని పార్లమెంట్ అధ్యక్షులు, యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ జి. నరసింహ యాదవ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను తిరుపతి ఆటోనగర్ వద్ద గల "తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ కార్యాలయం" నందు పెద్ద ఎత్తున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫోటో కు పూలమాలవేసి, పార్టీ జెండాను నరసింహ యాదవ్ గారు ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ 1982 కి పూర్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి తెలుగువారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉండేదని, పెత్తందారీ తనం ఎక్కువైందని, ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందకపోవడం వంటి విషయాలను గమనించిన నందమూరి తారక రామారావు ఆ సమయంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల కాలంలోనే రాష్ట్రమంతా పర్యటించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ పుట్టుకే బడుగు బలహీన వర్గాల అందరికీ కూడు. గుడ్డ. ఉండటానికి ఇల్లు అందరికీ ఉండాలని ఆకాంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి రాష్ట్రంలో ఎంతోమంది గారిన వర్గాలను రాజకీయాలలో ఉన్నత స్థాయికి తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ ఆనాడు ఎన్టీ రామారావు ఈరోజు చంద్రబాబు గారికి సాధ్యమని చూపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని 43 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో అలుపెరగని పోరాటం చేస్తూ అధికారంలో ఉన్న లేకున్నా ప్రజల కోసం ప్రజల క్షేమం కోసం పనిచేసే నాయకత్వం తెలుగుదేశం సొంతం అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు తిరుపతి విషయానికి వస్తే తెలుగు గంగ స్విమ్స్ హాస్పిటల్ బోర్డు హాస్పిటల్ మహిళా యూనివర్సిటీ తిరుమలలో అన్నదాన క్యాంటీన్ ఇలాంటి ఎన్నో గొప్ప గొప్ప పథకాలను తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని సందర్భంగా వారు తెలియజేశారు. దేశ చరిత్రలో ఎక్కడా కూడా చేయని విధంగా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల కోసం ఎమ్మెల్యే టికెట్లను సైతం కేటాయించి చట్టసభల్లో వారు అడుగుపెట్టే విధంగా తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించిందన్నారు. తాను కూడా ఎన్టీఆర్ అభిమానిగా రాజకీయాల్లోకి ప్రవేశించిన విషయాన్ని గుర్తు చేశారు. నందమూరి తారక రామారావు ఆశయాలను చంద్రబాబు, నారా లోకేష్ లు కొనసాగిస్తూ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారన్నారు.. తిరుపతి నగరంలో పెద్ద ఎత్తున ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. వెనుకబడిన కులాల కోసం, ప్రజల అభివృద్ధి కోసం రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. 43 ఏళ్ల ప్రస్థానంలో సమాజం ఎంతో అభివృద్ధి చెందేలా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని చెప్పారు . ఈ వేడుకల్లో నగర డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సదాశివం రాష్ట్ర నాయకులు కోడూరు బాలసుబ్రమణ్యం దంపూరు భాస్కర్ మన్యం శ్రీనివాసులు బిజి కృష్ణ యాదవ్ పార్టీ అధ్యక్షులు చినబాబు మహేష్ యాదవ్ యశ్వంత్ రెడ్డి రవిశంకర్ యాదవ్ కార్పొరేటర్ అనిత సింధుజ చంగయ్య వెంకటరత్నం బిసి నాయకులు జగన్నాదం రామారావు నాని లోక నాధం శంకర్ యాదవ్ సరోజమ్మ శాంతి నాగరాజు రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టిడిపి ఆవిర్భావంతోనే తెలుగు జాతికి నవోదయం..!

### అధ్యక్షుడు బెల్లంకొండ మురళి

### టిడిపి జెండా.... ప్రజా అభ్యుదయానికి ఎజెండా అంటూ పార్టీ శ్రేణులు వెల్లడి



వాడవాడలా ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిన్నగొట్టిగల్లు మార్చి 29 మనం న్యూస్: నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీతోనే, తెలుగుజాతికి నవోదయం కలిగిందని ఆ పార్టీ చిన్నగొట్టిగల్లు మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి అన్నారు. శనివారం ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలు మేరకు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చిన్నగొట్టిగల్లు మండలంలోని ప్రతి పంచాయతీలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలు దిశలా చాటింది ఎన్టీఆర్ మాత్రమేనన్నారు. ఎన్టీఆర్ టిడిపిని స్థాపించిన 9 నెలలలోనే ప్రభంజనాన్ని సృష్టించేలా సంక్షేమ పథకాలను అమలు చేసి పేదోళ్ల పాలిట ఆరాధ దైవంగా మారారని అన్నారు. ఎంపీటీసీ విజయ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ రాజకీయరంగంలోనూ, సినీ రంగంలోనూ ఎన్టీఆర్ కు సాటి ఎవ్వరూ లేరని అన్నారు. మాజీ జెడ్పిటిసి శోభ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఉన్నత విద్యను అందించిన ఎన్టీఆర్,ఒక విజన్ ఉన్న వర్సిటీ అని అన్నారు.సమాజమే ఒక దేవాలయం ,ప్రజలే నా దేవుళ్ళు అంటూ నినాదించి,ప్రజల సంక్షేమం కోసం అనేక సంస్కరణలను అమలు చేసిన ఘనత ఎన్టీ రామారావుదేనని అన్నారు. టిడిపి సీనియర్ నాయకుడు మునస్వామి నాయుడు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలుగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. కోటి మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని తీసుకోవడం గర్వకారణమన్నారు. ప్రజా అభ్యుదయానికి తెలుగుదేశం పార్టీ ఒక ఎజెండాగా కృషి చేస్తున్నదని పేర్కొన్నారు . నారా చంద్రబాబు నాయుడే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అని అన్నారు .భాకారాపేట మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పార్టీ క్యాడర్ను పటిష్టం చేసి తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి అహర్నిషలుగా కృషి చేద్దామంటూ ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం భారీగా కేక్ ను కట్ చేసి ఒకరికొకరు పంచిపెట్టుకుంటూ ఎన్టీఆర్ అమర్ రహే హై.. జయహో బాబు జయహో అంటూ నినాదాలు పలికారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ నాగ చెంగమ నాయుడు,మదన్ మోహన్, మల్లికార్జున రెడ్డి,అనంత చంద్రశేఖర్, గురుమూర్తి, మౌలాలి, హైదర్ వల్లి, జేడీ బాలాజీ, ప్రతాప్ రెడ్డి,జయచంద్రారెడ్డి, అమర్నాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ సహదేవ రెడ్డి, రవీంద్రారెడ్డి, కుమారస్వామి రెడ్డి, వెంకటరత్నం, నాగరాజ, చోటి మస్తాన్, రఫీ,జనార్దన్ శెట్టి, మల్లికార్జున, రెడ్డి,రెడ్డప్ప రెడ్డి, రమణారెడ్డి, కాకి వెంకటరమణ,వెంకీ,గుంతాటి మురళి,తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుక కార్యక్రమం

**రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కనత్తం మణి**






కుప్పం మార్చి 29 మనం న్యూస్: కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ సంబంధించిలితెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు43 ఏళ్లుగా తెలుగు ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్న పార్టీ..మన తెలుగుదేశం పార్టీ. 'అన్న' నందమూరి తారకరామారావు గారి దివ్యఆశీస్సులతో.సంచలనంగా ఆవిర్భవించిన తెలుగుదేశం దేదీప్యమానంగా వెలుగుతున్నదంటే అందుకు కారణం కార్యకర్తల తిరుగులేని పోరాటం, నిబద్ధత, త్యాగగుణం. పీకపై కత్తిపెట్టినా 'జై తెలుగుదేశం' నినాదం తప్ప వేరే మాట వినిపించని గొంతుక ఉండే కార్యకర్తలు ఉన్న ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం. తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం పుట్టిన జెండా.తెలుగు వారిని అభివృద్ధి పథాన నడిపించిన జెండా.తెలుగు వారి ఆత్మగౌరవాన్ని చాటిన జెండాతెలుగు వారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఇచ్చిన జెండా.ఆడపడుచులకు అండగా నిలిచిన జెండారైతన్నల కన్నీరు తుడిచి, వెన్నంటే ఉన్న జెండా.సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాజకీయానికి అర్థం మార్చిన జెండా.బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం తెచ్చిన జెండా. భావితరాల భవిష్యత్తుకు అండగా నిలిచే పాలసీలు తెచ్చిన జెండా... మన పసుపు జెండా! దేశంలో మరే రాజకీయ పార్టీ కూడా తెలుగుదేశం స్థాయిలో ప్రజల జీవితాలను ప్రభావితం చేయలేదు. తెలుగు రాష్ట్రాల్లో అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ముందు..ఆ తరువాత అని ప్రతి ఒక్కరు గుర్తించే పరిస్థితి ఉంది. ప్రజల జీవితాల్లో ఆ స్థాయి మార్పులు తెచ్చిన ఏకైక పార్టీ తెలుగు దేశం.కోటికి పైగా సభ్యత్వాలతో అసాధారణ రికార్డును సృష్టించి...తెలుగువాడి పౌరుషంలా రెపరెపలాడుతున్న మన తెలుగు దేశం జెండాకు, ఆ జెండా మోస్తున్న కార్యకర్తలకు, నాయకులకు సెల్యూట్ చేస్తూ...చారిత్రాత్మక దినమైన నేటి రోజున...ప్రజా సేవకు పునరంకితం అవుతామని సంకల్పంచేస్తున్నానుజై తెలుగుదేశం...జోహార్ ఎన్టీఆర్! వివిధ వర్గాల ప్రజలు రకరకాల పండుగలు జరుపుకుంటారు. కానీ అన్నివర్గాల వారు జరుపుకునే పండుగ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం. తెలుగుదేశం పార్టీ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. తెలుగుదేశం పార్టీ ప్రజల కష్టాల నుంచి ఆవిర్భవించింది.ఆత్మగౌరవనినాదంతో ఎన్టీఆర్ ముందుకెళ్లారు.రోజురోజుకూటీడీపీబలోపేతమవడానికి కార్యకర్తలే కారణంపసుపు జెండా అంటే ఒక స్ఫూర్తి. టీడీపీ ఆవిర్భావం ముందు, ఆ తర్వాత అన్న విధంగా తెలుగుజాతిని చూడాలి. సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చి వెనకబడిన వర్గాలకు అండగా నిలబడ్డాంఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేదలకు రూ.2లకే కిలో బియ్యం, పెన్షన్, జనాతా వస్త్రాలు, పక్కా ఇల్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. దేశంలో సంక్షేమ యుగాన్ని తీసుకొచ్చింది ఎన్టీఆర్టెక్నాలజీని అందిపుచ్చుకుని అవకాశాలు సృష్టించాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాం. తెలుగుదేశం పార్టీ ప్రాంతీయ పార్టీగా ఉండి జాతీయ స్థాయిలో కీలక పాత్ర పోషించింది. ఇది మన తెలుగుజాతికి గర్వకారణం. 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు, సవాళ్లను ధీటుగా ఎదుర్కొని నిలబడ్డామంటే దీనికి కార్యకర్తల త్యాగాలు, పోరాటేలా కారణం.2019 తర్వాత దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు, బెదిరింపులు, అరెస్టులు వంటి చర్యలతో భయోత్పాతం సృష్టించిన కార్యకర్తలు జెండా వదల్లేదు.త్యాగాలు, పోరాటాలు టీడీపీకి కొత్తకాదు. ఏం చేసినా రాష్ట్రం కోసం, ప్రజల అభివృద్ధి కోసమే పార్టీ కేడర్ నిలబడ్డారు.ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఆర్థికంగా బాగున్నవారు అట్టడుగున ఉన్నవారికి సహకారం అందించి పైకి తీసుకురావడం. కార్యకర్తలకు ఆవిర్భావ శుభాకాకంక్షలు తెలపడమే కాదు..వారికి జన్మంతా రుణపడి ఉంటాను.తెలుగుదేశం బలోపేతం అవ్వడం అంటే రాష్ట్రానికి మంచి జరగడమే అన్నారు

## తెలుగువారి ఆత్మగౌరవానికి 43 సంవత్సరాలు

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వేదిక తెలుగుదేశం పార్టీ

**ఎన్టీఆర్ స్ఫూర్తితో, చంద్రబాబు నాయకత్వంలో పేదల అభ్యున్నతికి పాటుపడతాం**

**ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన చమర్తి జగన్మోహన్ రాజు**



తెలుగువారి ఆత్మగౌరవం ప్రపంచానికి చాటి చెప్పి 43 సంవత్సరాలు అయ్యిందని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వారి సంక్షేమం కోసం వేదికగా మారి, అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా, చంద్ర బాబు లక్ష్యాలకు ఆదర్శంగా 43 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పసుపు జెండా ఎగరవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేటలోని ఎన్టీఆర్ విగ్రహానికి చమర్తి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 43 ఏళ్ల క్రితం ఆత్మగౌరవం కోసం, బడుగుల అభ్యున్నతి కోసం వేసిన అడుగు నేడు ప్రపంచంలోనే తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన పార్టీగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని, ఒకవైపు పేదల అభ్యున్నతి తో పాటు, అభివృద్ధిని ఎలా ముందుకు తీసుకు వెళ్లాలో రాజకీయ పార్టీలకు నేర్పిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అలాంటి పార్టీలో తాము భాగస్వాములు అయినందుకు, అలాంటి నాయకుల వద్ద పనిచేసినందుకు తమకు గర్వంగా ఉందని, అలాగే రాష్ట్రంలోని ప్రతి గ్రామం, ప్రతి ఇంటికి మంచి చేసిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది తెలుగుదేశం పార్టీ అని, అందుకే నేడు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొని ఉందని, పసుపు జెండాలు రెపరెపలాడుతున్నాయని, 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నాయకులకు కార్యకర్తలకు పార్టీకి అండగా ఉంటున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. పసుపు శుభ సూచికమని, పసుపు జెండా ఎగిరిన ప్రతి గ్రామము అభివృద్ధి పథంలో నడుస్తుందని, ప్రతి మంచికి పసుపు అవసరమని, అలాంటి మంచి కోరుకునే పార్టీకి ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని, ప్రజల కోసం, ప్రజల వలన, ప్రజలతో ఏర్పడిన తెలుగుదేశం పార్టీ 43వ సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఇదే స్ఫూర్తితో ప్రజలకు మేలు చేసేందుకు నిరంతరం అందుబాటులో ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పసుపు

# తెలుగుదేశంపార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది.**

ఈ కార్యక్రమమునకు జిల్లా పార్టీ నాయకులు కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యులు గౌరు చరితా రెడ్డి, కొడుమూరు నియోజకవర్గం శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, యం.యల్.సి బి.టి.నాయుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజి మంత్రివర్యులు కె.ఇ.ప్రభాకర్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకెపోగు ప్రభాకర్, రాష్ట్ర డైరెక్టర్లు షేక్ ముంతాజ్, నంద్యాల నాగేంద్ర, ధరూర్ జేంస్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు వై.నాగేశ్వరరావు యాదవ్, పోతురాజు రవికుమార్, శ్రీయుతులు కె.వి.సుబ్బా రెడ్డి, పద్మలత రెడ్డి, కె.ఇ.జగదీష్, దాశెట్టి శ్రీనివాసులు, శ్రీనివాస్ భట్, నరసిమ్హులు, నంధి మధు, బషీర్, చంద్రకాంత్, సత్రం రామక్రిష్ణుడు, మల్లెల పుల్లా రెడ్డి, పేరపోగు చిన్న మారెన్న, బాబు రావు, రామాంజనేయులు, పేరపొగు రాజు, పౌల్ రాజ్, కార్యకర్తలు మరియు అభిమానులతో అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని పూర్తి విజయవంతం చెయడమైనది.



కార్యక్రమంలో భాగంగా యన్.టి.ఆర్ సర్కిల్ నందు పార్టీ వ్యవస్థాపకులు కీ,శే,, నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు, అనంతరం జిల్లా పార్టీ కార్యాలయం ఆవరణ యందు కీ,శే,, నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో కీ,శే,, నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి తెలుగుదేశంపార్టీ 43వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సంధర్భంగా కేక్ కట్ చేయడమైనది. నియోజకవర్గముల వారీగా ఎంపిక చేయబడిన పార్టీ సీనియర్ నాయకులకు (1) పి.హనుమంతరావు చౌదరి (కర్నూలు), (2) కురువ పెద్ద అమీన్ (పాణ్యం), (3) మద్రి శ్రీ రాములు (పత్తికొండ), (4) జి.క్రిష్ణయ్య యాదవ్ (కోడుమూరు), (5) యస్.ఖాసిం వలి (ఎమ్మిగనూరు), (6) ముత్తు రెడ్డి (మంత్రాలయం), (7) యస్.మారుతి రావు (ఆదోని), (8) నగరడోన కిష్టప్ప (ఆలూరు) శాలువా వేసి సత్కరించడం జరిగింది.

# జగ్గంపేటలోఘనంగా తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవం



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జగ్గంపేట నియోజకవర్గంవ్యాప్తంగా ఆనందో ఉత్సాహాల మధ్య శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి 43 కేజీల భారీకే కట్ చేశారు. అనంతరం జగ్గంపేట కూడలిలో నూతన పార్టీ స్థూపాన్ని ఏర్పాటు చేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం కాకినాడ రోడ్ లోని స్మారక మందిరం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం కార్యకర్తలకు నాయకులకు అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఎన్టీఆర్ 1982 మార్చి 29న ఆవిర్భవించిన టీడీపీ 43 వసంతాలు పూర్తిచేసుకొని శనివారం 44వ ఏట అడుగుపెడుతోంది అని ఈ 43 ఏళ్ల ప్రస్థానంలో అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులోనూ.. అధికారంలో లేనప్పుడు ప్రజల సమస్యలపై వారి పక్షాన నిలబడటంలోనూ ప్రత్యేక ముద్ర వేసుకుంది. ప్రజలకు అవసరమైన మౌళి క సదుపాయాల కల్పన టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పెద్దఎత్తున జరిగింది. కూడు గుడ్డ, నీడ నినాదంతో తెలుగువారి ఆత్మగౌరవం ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనత తెలుగుదేశం పార్టీ కే చెందుతుందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టభద్రం, జీనురాంబాబు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లి రాజు, మండపాక అప్పన్న దొర, బోది రెడ్ల సుబ్బారావు పిలా మహేష్, బొండా శ్రీనుబాబు, బొండా రాజేష్, బద్ది సురేష్, కొంద్రోతు శ్రీను, నాండ్ల చిరంజీవి, దేగల సత్తిబాబు, సూతి శ్రీను, కోడూరి రమేష్, సాంబ బత్తుల చంద్రశేఖర్, ఎస్వీ ప్రసాద్, ఎండి కాజా, ఉప్పలపాటి బుల్లి అబ్బులు, ముక్క పాలు బాబు, రిస్ రమణ, కుప్పతాతా రావు,

# పండుగ వాతావరణం తలపిస్తున్న మైలవరం ప్రాంతం...

**రంగ రంగ వైభవంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవం...**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మైలవరం ప్రాంతం అంతా పసుపుమయంతో పండగ వాతావరణం తలపిస్తుంది. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను టీడీపీ నాయకులు, తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. నటసార్వభౌమ, స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43వ వసంతాలు జరుపుకుంటున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆఫీస్ నుండి వందలాదిగా పాల్గొని ర్యాలీగా బయలుదేరి మైలవరం పెద్ద హరిజనవాడ వద్ద గల తెలుగుదేశంపార్టీ దిమ్మ వద్ద పార్టీ జెండా ఆవిష్కరించి, విగ్నేశ్వర హోటల్ వద్ద, పంచాయతీ ఆఫీసు వద్ద గల ఎన్టీఆర్ విగ్రహం వద్ద, నూజివీడు రోడ్డు డౌన్ సెంటర్ వద్ద, విజయవాడ రోడ్ లోని



తెలుగుదేశం పార్టీ దిమ్మెల వద్ద పార్టీ జెండాలను ఆవిష్కరించి, వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతంగా నిర్వహించారు.

## పగడాల ప్రవీణ్ మృతికి పాస్టర్లు కొవ్వొత్తుల తో నివాళులు



తిరుపతి మార్చ్ 30 మనం న్యూస్ : పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతికి తిరుపతి పాస్టర్లు ఆంధ్రప్రదేశ్ డిసబ్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ వై ప్రవీణ్ , ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులు అర్పించారు .తిరుపతి యునైటెడ్ క్రిస్టియన్ చర్చస్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు తిరుపతి వెస్ట్ చర్చి వెలుపల మార్చి 25న అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పాస్టర్.ప్రవీణ్ పగడాల మృతికి తిరుపతిలోని అన్ని క్రైస్తవ సంఘాలు, పాస్టర్లు, నాయకులు, విశ్వాసులు పాల్గొని ఆయన కుటుంబ సభ్యుల కోసం, ఆయన పరిచర్య కోసం ప్రార్థన చేస్తు, కొవ్వొత్తులు వెలిగించి నివాళాలు అర్పించి సంతాపం తెలిపారు. పాస్టర్. అరుణ్ అరుసు మాట్లాడుతూ క్రైస్తవ సమాజం ఒక మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని, ఆయన స్థానాన్ని ఎవరు పూర్తిచేయలేరని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ బిషప్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ క్యాండిల్ వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పగడాల ప్రవీణ్ మృతికి కారణాలు వెంటనే ప్రభుత్వం వెల్లడించాలని కోరారు. పాస్టర్.ప్రవీణ్ పగడాల మరణ విచారణ త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఉన్న అనుమానాలను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంతాప కార్యక్రమంలో ఈస్ట్ పారిష్ పాస్టర్. బెంజిమెన్, వెస్ట్ చర్చి పాస్టర్.జాన్సన్, రిటైర్డ్ ఎఎస్ పి దేవదానం, పాస్టర్. లాజర్, ఉప సర్పంచి ఉమాపతి, దిలీప్ కుమార్, రాజేష్ అమర్ దేవ్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలో ప్రార్థన చేస్తు, కొవ్వొత్తులు వెలిగించి నివాళాలు

**తిరుపతిలోని అన్ని క్రైస్తవ సంఘాల నాయకులు**



తిరుపతి మార్చ్ 30 మనం న్యూస్ పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి తిరుపతి పాస్టర్లు అన్ని క్రైస్తవ సంఘాల నాయకులు రెస్ట్ చర్చిలో ప్రార్థనలు నిర్వహించి కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించామనీ పాస్టర్ అరుల్ అరుసు ఆ ప్రకటనలో తెలిపారు . శనివారం తిరుపతి యునైటెడ్ క్రిస్టియన్ చర్చస్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 6 గంటలకు తిరుపతి వెస్ట్ చర్చి వెలుపల మార్చి 25న అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పాస్టర్.ప్రవీణ్ పగడాల మృతికి తిరుపతిలోని అన్ని క్రైస్తవ సంఘాలు, పాస్టర్లు, నాయకులు, విశ్వాసులు పాల్గొని ఆయన కుటుంబ సభ్యుల కోసం, ఆయన పరిచర్య కోసం ప్రార్థన చేస్తు, కొవ్వొత్తులు వెలిగించి నివాళాలు అర్పించి సంతాపం తెలిపారు. పాస్టర్. అరుల్ అరసు మాట్లాడుతూ క్రైస్తవ సమాజం ఒక మహోన్నత వ్యక్తిని కోల్పోయిందని, ఆయన స్థానాన్ని ఎవరు పూర్తిచేయలేరని తెలిపారు. పాస్టర్.ప్రవీణ్ పగడాల గారి మరణ విచారణ త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఉన్న అనుమానాలను తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఏర్పేడు గోపాల్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే పులివర్తి నాని.



రామచంద్రాపురం : మండలంలోని నడవలూరు గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు, ఏర్పేడు గోపాల్ రెడ్డి ని ఎమ్మెల్యే పులివర్తి నాని శనివారం పరామర్శించారు. తెలుగు యువత కార్యదర్శి ఏర్పేడు వేదాంత రెడ్డి తండ్రి ఏర్పేడు గోపాల్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో మంచానికి పరిమితమయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని స్వయంగా గోపాల్ రెడ్డి ఇంటికి వెళ్లి గోపాల్ రెడ్డి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడొద్దు నీ ఆరోగ్య సంరక్షణ కోసం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబ సభ్యులు కూడా ఎమ్మెల్యే ధైర్యం చెప్పి మీ కుటుంబానికి నేను అండగా ఉంటాను... ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం తిరుమలరెడ్డి, ఎం చిన్నబాబు, వసంత్ కుమార్ నాయుడు, కోటేశ్వర్ రెడ్డి, టీ.కేశవుల నాయుడు.కే ముని కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, అర్జున్, మాజీ సర్పంచ్ ఎన్ రామచంద్రారెడ్డి, సాయి ప్రసాద్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, ఏర్పేడు వేదాంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధ్యక్షుడు కారు దగ్గం కేసులో ఒకరు అరెస్ట్



రామసముద్రం, మార్చి 29 మనం న్యూస్: మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ ఇన్నోవా కారుకు నిప్పు పెట్టిన కేసులో ఒకరిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గడిచిన 15 రోజులు ముందు అర్ధరాత్రి మండల టిడిపి అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్ కు సంబంధించిన ఇన్నోవా కారుకు,ఆయన ఇంటి ముందరే నిప్పు పెట్టిన కేసును చేదించామన్నారు.ఈ కేసులో గుంతలపేటకు చెందిన శ్రీనివాసులు ను అరెస్ట్ చేసి అతనిపై సిఆర్ 24/25 .యుయస్ 326 ఎఫ్ బి ఎన్ ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించనున్నట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. అరెస్టు చూపిన వారిలో సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ లోకేష్, కానిస్టేబుల్ కిరణ్ యాదవ్ ఉన్నారు.

## నారాయణరెడ్డిగారి పల్లెలో అమానుష ఘటన...


**తొమ్మిదేళ్ల బాలుడు పై లైంగిక దాడి...**

**ఫోక్సో కేసు నమోదు...సంబేపల్లి పోలీసులు**



సంబేపల్లి, మార్చ్ 29, మనం న్యూస్: సంబేపల్లి మండలం నారాయణరెడ్డిగారిపల్లిలో అమానుష ఘటన చోటు చేసుకుంది. ఈనెల 27న నారాయణరెడ్డిగారిపల్లిలో ఇంటి ముందు సైకిల్ తోక్కుకుంటున్న 9 ఏళ్ల బాలుడిని అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ తిరుపతి రమేష్ మాయమాటలు చెప్పి ఆటోలో ఊరు శివారులోకి ఎత్తుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. జరిగిన విషయాన్ని బాధిత బాలుడు తల్లిదండ్రులు దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో బాలుడి తల్లిదండ్రులు సంబేపల్లి పోలీస్ స్టేషన్ కు వెళ్లి రమేష్ పై ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సంబేపల్లి ఎస్సై భక్తవత్సలం నిందితుడు రమేష్ పై పోక్సో కేసు నమోదు చేసి నిందితుడు ఆటో డ్రైవర్ తిరుపతి రమేష్ (38) ను అరెస్టు చేసి ఆటోను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. నిందితుడు తిరుపతి రమేష్ ను పోలీసులు రిమాండ్ కు తరలించారు.

## శ్రీ సుందరరాజ స్వామి కి 7 లక్షలు విలువైన వజ్రకవచాలు బహుకరణ



తిరుచానూరు, మార్చి 29 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయం శ్రీ సుందరరాజస్వామి కి హైదరాబాదుకు చెందిన మురళీకృష్ణ ఏడు లక్షలు విలువైన వజ్రకవచాలను ఆలయ ఏఈవో దేవరాజులు, ఇన్చార్జి సూపర్డెంట్ ప్రసాద్ కి అందజేశారు. అంతకు ముందు అధికారులు వజ్రకవచాలు శ్రీ సుందరరాజస్వామి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వజ్రకవచాలను శనివారం స్వామి వారి జన్మనక్షత్రం ఉత్తరాభాద్ర సందర్భంగా స్వామికి అలంకరించి బంగారు తీర్చిపై స్వామివారు తిరుమడ వీధులలో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ దేవరాజులు, ఇంచార్జ్ సూపరింటెండెంట్ ప్రసాద్, అర్చకులు బాబు స్వామి, ఇన్స్పెక్టర్లు సుభాస్కర్ నాయుడు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తిరుచ్చి పై ఊరేగిన సుందరరాజస్వామి



తిరుచానూరు, మార్చి 29 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధఆలయంలో కొలువైన శ్రీ సుందరరాజస్వామివారు శనివారం బంగారు తిరుచ్చి పై మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి జన్మనక్షత్రం ఉత్తరాభాద్ర సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీ సుందరరాజ స్వామి ఉత్సవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం శ్రీ సుందరరాజస్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చి పై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న స్వామివారు ఉభయ దేవేరులతో కలసి తిరుచ్చి పై కొలువుదీరి నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్లు సుభాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా అగ్ని మారెమ్మ అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం.. వేల సంఖ్యలో పోటెత్తిన భక్తాదులు

### అగ్ని గుండ ప్రవేశం చేసిన అమ్మవారి విగ్రహాన్ని పుష్ప పల్లకి లో ఊరేగింపు ప్రారంభించిన ఆలయ కార్యా నిర్వాహకులు మణి



కుప్పం మార్చి 29 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని దళవాయి కొత్తపల్లి గ్రామంలో వెలిచిన గ్రామదేవత శ్రీ అగ్ని మారమ్మ అమ్మవారి 45 వ జాతర ఈనెల 19వ తేదీ న ప్రారంభించిన జాతర లో ప్రతిరోజు హరికథలు, ఉత్సవాలు, నాటకం అంగరంగ వైభవంగా జరిగాయి. శుక్రవారం సాయంత్రం అగ్నిగుండ ప్రవేశం ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా అమ్మవారి విగ్రహాన్ని పుష్ప పల్లకిలో ఊరేగింపు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాగా అమ్మవారి జాతర నేడు జరగబోయే శయనోత్సవం తో ముగుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జాతర దిగ్విజంగా జరగడానికి సహకరించిన డీకే పల్లి గ్రామ పెద్దలు, యువతకు మరియు భక్తాదులకు ధన్యవాదాలు తెలిపారు.

## అన్నమాచార్య కళామందిరంలో ఘనంగా శ్రీ గోవిందరాజస్వామివారి ఆస్థానం



శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల 522వ వర్ధంతి మహోత్సవాల్లో చివరి రోజైన శనివారం తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో శ్రీ గోవిందరాజస్వామివారి ఆస్థానం ఘనంగా జరిగింది. భక్తుడి చెంతకు భగవంతుడు రావడం అనే ఆర్యోక్తికి తార్కానంగా శ్రీ వేంకటేశ్వర స్వామి కి పరమభక్తుడైన అన్నమాచార్యుడు వెలసిన అన్నమాచార్య కళామందిరానికి శ్రీ గోవిందరాజస్వామి ఉత్సవర్లు వేంచేయడం సంప్రదాయంగా కొనసాగుతోంది. అనంతరం గోవిందరాజస్వామివారిపై అన్నమయ్య రచించిన సంకీర్తనలను ప్రాజెక్టు కళాకారులు సుమధురంగా ఆలపించారు. అంతకుముందు ఉదయం 7 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులను ఆలయం నుండి ఊరేగింపుగా నాలుగు కాళ్ల మండపం, తీర్థకట్టవీధి మీదుగా అన్నమాచార్య కళామందిరానికి తీసుకొచ్చారు. ఆస్థానం అనంతరం తిరిగి ఉదయం 10 గంటలకు ఉత్సవమూర్తులను గోవిందరాజస్వామివారి ఆలయానికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవో శాంతి, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు రాజగోపాలరావు, ఇతర అధికారులు, కళాకారులు, పురప్రజలు పాల్గొన్నారు.

## ముత్యపుపందిరి వాహనంపై శ్రీ రామచంద్రమూర్తి దర్శనం



తిరుపతి(టీటీడి), మార్చి29,మనం న్యూస్: తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు శనివారం రాత్రి 7 గంటలకు ముత్యపుపందిరి వాహనంపై శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. గజరాజులు, వృషభాలు, అశ్వాలు ముందు కదులుతుండగా, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా స్వామివారు ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగించే ముత్యపుపందిరిపై భక్తులను చల్లగా ఆశీర్వదిస్తారు. జ్యోతిషశాస్త్రం ముత్యాన్ని చంద్రునికి ప్రతీకగా చెబుతోంది. సముద్రం మనకు ప్రసాదించిన మేలివస్తువులలో ముత్యం ఒకటి. చల్లని ముత్యాల కింద నిలిచిన స్వామివారి దర్శనం తాపత్రయాలను పోగొట్టి, భక్తుల జీవితాలకు చల్లదనాన్ని సమకూరుస్తుంది. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో శ్రీ రవి, సూపరింటెండెంట్ శ్రీ మునిశంకర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సురేష్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం



రామసముద్రం, మార్చ్ 29 మనం న్యూస్: మండలంలో తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రామసముద్రం చెక్ పోస్ట్ కూడలిలో మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి స్వీట్లు పంచి పెట్టడం జరిగింది. అలాగే చెంబకూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జెండా ఆవిష్కరించి కేకును కట్ చేసి ప్రజలకు పంచి పెట్టడం జరిగింది. అనంతరం స్వీట్లు పంచి జై తెలుగుదేశం జై చంద్రబాబు జై ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేసి అభిమానాన్ని చాట్టుకొన్నారు. మండలంలో పలు పంచాయతీలో వేడుకలు జరుపు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడు, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ తిప్పన్న టేకుపల్లి రమణ, వికాస్ స్వామి, రంగాని వెంకటేష్,మాజీ సర్పంచ్ పాలకోవా కృష్ణమూర్తి,సర్పంచ్ ఇంజం వెంకటరమణ, టేకుపల్లి రామ్మూర్తి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం నాయుడు, ఇలియాజ్ బాయ్,మనీ విజయ్ కుమార్, కైకాల కృష్ణమోహన్ కైకాల శ్రీనివాసులు, సుధాకర రెడ్డి, షాధుల్లా, లోకేష్ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు: బొజ్జల సుధీర్ రెడ్డి




శ్రీకాళహస్తి మార్చి 29(కురుక్షేత్రం ప్రతినిధి):-పట్టణంలోని పార్టీ కార్యాలయం నందు స్వర్గీయ నందమూరి రామారావుకి నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. అనంతరం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లో జరిగిన వివిధ గ్రామాలు పట్టణాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం సందర్భంగా శనివారం తెలుగుదేశం పార్టీ జెండాలు ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాలకు చేయూతని ఇచ్చే దిశగా ఏర్పాటు చేసిన ఈ తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో కూడా తెలుగుదేశం పార్టీ పేద ప్రజలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయ్ కుమార్, నాయకులు కంఠ రమేష్, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, చెంచయ్య నాయుడు, సుబ్బయ్య, ఢిల్లీ బాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, రేణుకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవం



బుచ్చినాయుడు కండ్రిగ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జెండా ఎగుర వేయడం జరిగినది మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యం సుధాకర్ నాయుడు మాట్లాడుతూ నవరస నట సార్వభౌముడు, నట వీఖ్యాత, పేదల పాలిట పెన్నిధి రెండు రూపాయలు కిలో బియ్యం పథకం విధాత పక్కా గృహాలు, పెన్షన్లు,జనతా వస్త్రాలు మొదలగు పేదలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేసిన నాయకుడు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు మహిళా యూనివర్సిటీ తిరుపతిలో మరియు తెలుగుగంగ కాలువ సృష్టికర్త కలియుగ అపర భగీరధుడు నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది అదేవిధంగా అదేవిధంగా మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ద్వారా మజ్జిగ వితరణ చేయడం పండ్లు పంపిణీ జరిగినది ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## మీ కోసం- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్ద చేయడం జరినది.

### జిల్లా ఎస్పి శ్రీ వి. హర్షవర్ధన్ రాజు



తిరుపతి,మార్చి29,మనం న్యూస్: రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండగ సెలవు దినంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అందు వల్లన సోమవారం (మార్చి 31) జరగనున్న మీ కోసం- ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్ద చేయడం జరినది.కావున, ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి, ఫిర్యాదులు చేసేందుకు జిల్లా పోలీసు కార్యాలయంకు సోమవారం 31.3.25 వ తేదీన ప్రజలు ఎవరు రావద్దని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎమ్మెల్యే నల్లారి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



కలికిరి మార్చి 29 మనం న్యూస్ వివిధ అనారోగ్య సమస్యలు, రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులై ఆసుపత్రులలో చికిత్స పొంది ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ కొరకు దరఖాస్తులు చేసుకున్న నిస్సహాయులకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ 23.30 లక్షల రూపాయలు మంజూరైంది. ఈ నిధులను గుర్రంకొండ కలికిరి కలకడ మండలాలకు చెందిన లబ్ధిదారులకు నగిరిపల్లెలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం ఆయన చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఆపత్కాలంలో నిస్సహాయలైన పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సకాలంలో ఆర్థిక సాయం అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద ప్రజల పక్షపాతి అని ప్రశంసించారు.



## సబ్ జైలు ను సందర్శించిన 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్

గౌరవ హైకోర్టు ఆదేశాలమేరకు తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని సబ్ జైలును శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్ శ్రీనివాస్ నాయక్ సందర్శించడం జరిగింది.

ముందుగా సబ్ జైల్లోని వంటశాలను, పరిసర ప్రాంతాలను, స్టోర్ రూమును పరిశీలించారు. తర్వాత ఖైదీలను సమస్యలపై అడిగి తెలుసుకున్నారు న్యాయమూర్తి మాట్లాడుతూ... ప్రతి ఒక్క రిమాండ్ ఖైదీలకు తప్పక చట్టం పై అవగాహనా కలిగివుండాలి అన్నారు. అలాగే బెయిల్ గురించి మరియు ఉచిత న్యాయం, న్యాయ చట్టం...మొదలైన చట్టాలపై అవగాహనా కలిపిచారు. మీ పరిసరప్రాంతాలు పరిశుభ్రముగా ఉండాలని తెలిపారు. మీకు ఏ సమస్యవున్న ఒక అర్జీ రూపంలో ఇచ్చినచో మీ సమస్య పరిష్కరించుటకు ప్రయత్నిస్తామని తెలిపారు.

## ఉగాది పండుగ సందర్బంగా కొత్త బట్టలు పంపిణీ



ఈరోజు (29/03/2025)యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం రాజులపాళ్లెం ఎస్టీ కాలనీ మరియు చిందేపల్లి ఎస్టీ కాలనీ పిల్లలకు ఉగాది పండుగ సందర్బంగా కొత్త బట్టలు పంపిణీ చేయడం జరిగిందని యువనేస్తం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ లు తెలిపారు. ఈ సందర్భంగా మునిశేఖర్ ,వినోద్ లు మాట్లాడుతూ ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గిరిజనులు గ్రామాలకు దూరంగా గుడిసెలలో నివసిస్తున్నారని వారు చాలా పేదరికం లో ఉన్నారని తెలిపారు. గిరిజన పిల్లలు బాగా చదువుకుంటేనే ఎస్టీ కాలనీలు అభివృద్ధి చెందుతాయని అందులో భాగంగానే యువనేస్తం ఆధ్వర్యంలో సాయంత్రం పూట ట్యూషన్ లు నిర్వహిస్తున్నామని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి యువనేస్తం అసోసియేషన్ దాతల సహాయంతో కృషి చేస్తుందని తెలిపారు. గిరిజన పిల్లలకు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ మండల కో ఆర్డినేటర్ అరుణ,మరియు వాలంట్రీలు మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయూ దూరవిద్య విద్యార్థులకు అందుబాటులో హాల్ టికెట్లు

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ దూర విద్యా విభాగం పరీక్షలు ఏప్రిల్ 2 తారీకు నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరగనున్నవి. ఈ సందర్భంగా విద్యార్థుల హాల్ టికెట్ల నూ ఎస్వియూ దూరవిద్య వెబ్సైట్ %షుషు.ంజబుఎంశీవ.ఖుఎ.అఅ% నందు అందుబాటులో ఉన్నవి. ఎస్వీయూ నోడల్ సెంటర్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు వెబ్సైట్ నందు విద్యార్థుల సొంత లాగిన్ ఐడి తో డౌన్లోడ్ చేసుకోవాలినీ, స్టడీ సెంటర్లలో ప్రవేశం పొందిన విద్యార్థులు వారి యొక్క స్టడీ సెంటర్ ఐడి తో లాగిన్ ద్వారా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని దూరవిద్య విభాగం డైరెక్టర్ ఆచార్య ఊకా రమేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## కొత్త ఏడాదిలో ప్రజలకు అంతా మంచే జరగాలిబీ ఎమ్మెల్యే ఆరణి



తిరుపతి: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. విశ్వావసు నామ సంవత్సరంలో ప్రజలందురూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తునున్నట్లు ఆయన చెప్పారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. సంప్రదాయబద్ధంగా ప్రతి ఒక్కరూ తెలుగు సంవత్సరాది ఉగాదిని ఘనంగా జరుపు కోవాలని ఆయన కోరారు.




## జనసేనపార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు.

వేసవికాలంలో ఎండ తీవ్రత ఎక్కువ అవుతున్న దృష్ట్యా,ఈరోజు శ్రీకాళహస్తి లో పాతబస్టాండ్ దగ్గర జనసేనపార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా కార్యదర్శి కొట్టే సాయి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, కుమార్, మాధవ మహేష్, కాపునాడు అధ్యక్షులు మరియు జనసేన పార్టీ నాయకులు గరికపాటి చంద్ర, పగడాలప్రతాప్, అరిగిల వేణుగోపాల్పగడాల సుధాకర్, వేపూరి భాస్కర్, టి ఆర్ బాలాజీ, ఈర్ల చిరంజీవి, ఢిల్లీ బాబు, లీలాధర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నల్లారి కిషోర్ ను కలిసిన నూతన ఏ ఎం సీ చైర్మన్ లు

కలికిరి మార్చి 29 మనం న్యూస్: నూతనంగా నియమితులైన వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ లు జి మాలతి, పురం రామ్మూర్తి లు శనివారం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కలిశారు కలికిరి మండలం, పత్తేగడ గ్రామం నగరిపల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన ను కలిసి పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు పదవులు దక్కడం లో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కృషి కి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి బాబురెడ్డి మరియు కలికిరి, పీలేరు మండలాల టీడీపీ నేతలు పాల్గొన్నారు.